
పి.యస్.నారాయణ

సాంఘిక నాటిక

# 'నాన్యః పంథాః...'



ఇందులో...

రంగనాథం...లాయర్...వయస్సు: 40 సం॥
చిరంజీవి...లాయర్ బావమరిది...వయస్సు: 25 సం॥
సింహాద్రి...లాయర్ గుమాస్తా...వయస్సు: 50 సం॥
విశాలాక్షి...క్లయింట్...వయస్సు: 25 సం॥
సత్యనారాయణమూర్తి...క్లయింట్ భర్త...వయస్సు: 30 సం॥

(అది లాయర్ రంగనాథం ఆఫీసు గది. కుడి పక్కన లాయర్ టేబుల్, ఆయన కుర్చీ...పుస్తకాల రాక్...రెండు మూడు అతిథి కుర్చీలు. ఎడం పక్కన గుమాస్తా టేబుల్, కుర్చీ... మధ్యలో సోఫాసెట్, టీపాయ్... తెర లేచేటప్పటికి—

లాయరు రంగనాథం, గుమాస్తా సింహాద్రి వారి వారి కుర్చీలల్లో కూర్చుని ఉంటారు.

చిరంజీవి మధ్య ద్వారం నుంచి ప్రవేశిస్తుంటాడు...)

చిరంజీవి: సింహాద్రీ! ఈ పదహా రంగుళాల సత్తు పప్పు గరిట నా చేతిలో కొచ్చి నలభై రోజు లయిపోయింది...అంటే అర్థమేమిటి?

సింహాద్రి: నలభై రోజులబట్టీ వరసగా మీరే పప్పు వండుతున్నా రన్నమాట!

చి: అబ్బ! పప్పు ముఖం కబుర్లు చెప్పబోకు!...మా అక్కయ్య పుట్టింటికి వెళ్ళిపోయి నలభై ఒక్క రోజులు అయిందీ అంటున్నాను!

రంగనాథం: చిరంజీవీ!

చి: నేను చెబుతున్నది నిజం, బావగారూ. అక్షరాలా నిజం. ఏంవయ్యా సింహాద్రీ! నేను చెప్పిన దాంట్లో తప్పేమైనా ఉన్నదంటావా?

సిం: నే నాయన ఉప్పు తింటున్నానండీ!

చి: నువ్వు ఎవ్వరి ఉప్పు తింటే నా కేంగాని. మాబావగారు ఉన్నారు చూచావూ!

సిం: లాయర్ రంగనాథంగారే కదండీ!...

చి: ...సాక్షాత్తూ ఈ రంగనాథస్వామే...

సిం: ఏం చేశారండీ?

చి: మా అక్కయ్య కొంప ముంచాడు.

రం: చిరంజీవీ!

చి: బావా!

రం: లోపలకు పో ముందు... లేనిపోని అవాకులూ చెవాకులూ కూస్తూ నన్ను విసిగించబోకు.

చి: నన్ను నలభై రోజులబట్టీ వంట ఇంటికి కట్టేసి విసిగించటం లేదూ... ఈ మండలంపాటు మన ఆచార్యుల వారి దగ్గరకు వెళ్ళి పూర్ణ చంద్రోదయం తెచ్చుకున్నా వంటికి కండైనా పట్టేది!

రం: నీ వంటా వద్దూ. పాడూ వద్దూ. పూర్ణచంద్రోదయమే తింటావో... సువర్ణ - సూర్యావర్తే తింటావో... హొటల్‌కు వెళ్దాం పద!

చి: అమ్మమ్మ... మా తాతల దగ్గర నుంచి ఎవ్వరం, ఎప్పుడూ హొటళ్ళలో భోజనం చేసిన వాళ్ళం కాదు. కావాలంటే నువ్వు వంట చేయి. నేను తింటాను. (రంగనాథం కోపంగా చూస్తాడు) పోనీయ్... మాఅక్కయ్యను...

రం: చిరంజీవీ! ఇంకోసారి ఆ మాట ఎత్తవద్దు... నా నిర్ణయాన్ని నే నెప్పుడో చెప్పాను!

చి: (నీరసంగా నిట్టూర్చి) ఊం...సాంబారులో కందిపప్పు వేయమంటారో పెసరపప్పు వేయమంటారో చెప్పు...

రం: నీ ఇష్టం...

సిం: (చప్పరిస్తూ) పెసరపప్పు అయితే చాలా ఘనంగా ఉంటుందండీ!

చి: ని న్నడగలేదు...బావగారూ! కొత్తిమేరాకు వేయమంటారా, కరివేపాకా?

రం: (విసురుగా) నీ ఇష్టం...

చి: చిన్నుల్లిపాయ లేయమంటారా? పెద్దుల్లిపాయా?

సిం: మన పెద్దమ్మాయి ఉన్నదీ చూచారూ, చిరంజీవి బాబూ, చిన్నుల్లి పాయ వేసి మహా ఫస్టుగా చేస్తుందండీ!

చి: ఏంవిటి?

సిం: కందిపచ్చడి!

చి: నేను సాంబారు గురించి చెబుతుంటే మధ్యలో కందిపచ్చడి ఎక్కడ నుంచి వచ్చిందయ్యా, స్వామీ? బావగారూ! రెండు పూటలకు ఒకేసారి పెట్టేయమంటారా? లేకపోతే ఈ పూటకేనా! ఇవాళ ఆదివారం...కోర్టు లేదు. రెండు పూటలా భోజనమే...

రం: నీ ఇష్టం...

చి: ప్రతి దానికీ నా ఇష్టమే అయితే చిటికలో వెళ్ళి మాఅక్కయ్యను తీసుకు వస్తాను...

రం: యూ షటప్...బయటకు పో ముందు.

చి: ఆ మాట మాత్రం అనవద్దు, బావగారూ! మా అక్కయ్య ఈలోపలకు వచ్చేటంతవరకూ నేను బయటకు వెళ్ళే ప్రసక్తే రాదు... నేను మీ ఎదుటగా లేకపోయానూ అంటే ఆమెకు పర్మినెంటుగా గుడ్‌బై చెప్పేస్తారు... అందుకని వస్తాను... టా. టా. బైబై. (లోపలకు వెళ్ళాడు)

సిం: అయ్యా రంగనాథంగారూ! వెనకటికి ఓ రామారావు సుష్టుగా భోజనం చేస్తే, మరో సుబ్బారావుకు అజీర్తి చేసిందట. అట్లా ఉన్నదీ...

రం: ఏంవిటది?

సిం: చాలా రోజులు అమ్మగారు ఊరికినే పుట్టింటికి వెళ్ళారు అనుకున్నాను. తరవాత తరవాత చిరంజీవి బాబు మాటలద్వారా ఏదో గొడవచ్చి ఆమెగారు వెళ్ళిపోయారూ అని అనిపించింది. ఆ గొడవ లేమిటో, ఆమెగారిని మీరు అమలాపురం ఎందుకు పంపించారో నాకయితే తెలియదు గాని, ఇక్కడ చిరంజీవి మాత్రం అడ్డగుడ్డ బిగించి వంట ఇంట్లో అష్ట కష్టాలూ పడుతున్నాడు!

రం: చూడు, సింహాద్రీ! జీవితంలో చీకటీ—వెలుగులు సహజ మయ్యా!

సిం: ఏంవోగాని, బాబూ, అమ్మగారు లేకపోతే ఈ ఇల్లు ఇల్లులా లేదు. పౌడర్ లేకుండా కారం బోర్డు ఆడుతున్నట్లున్నది...కాయ కదిలి చస్తుంటేనా?

చి: (లోపల నుంచి గరిటతో సహా మళ్ళీ బయటకు వచ్చి) బావా! సాంబారులో సాంబారు పొడి వేశాను. కాస్త రొయ్య పొట్టుకూడా వేస్తే...

రం: ఇక నిన్ను తన్ని బయటకు నెట్టడమే ఆలస్యం...

చి: రొయ్యపొట్టు వేస్తే తన్నటం ఖాయంట, సింహాద్రీ! ఇది చాలా బాగున్నది కదూ?

సిం: మన పెద్దమ్మాయి కూతురున్నది చూచారూ... చూట్టానికి వేలెడంత లేదూ... చేప పిల్ల కనబడితే సరి... మేకపిల్లలా ఎగిరి మీద పడుతుంది.

చి: మాఅక్కయ్య అయితే లేడిపిల్లే. ఇక ఇంట్లో ఒక చోట నిలుస్తుందంటావా?

సిం: మన ఆడవాళ్ళూ అంతేనండి... రొయ్య పొట్టంటే... అబ్బో...అబ్బో...(లొట్ట లేస్తాడు)

రం: చిరంజీవీ...



సూపర్ ఫ్రెష్ బినాకా టాప్
టూత్‌పేస్ట్‌తో పూర్తి
తాజాదనాన్ని అనుభవించండి




సూపర్ ఫ్రెష్ బినాకా టాప్ టూత్‌పేస్ట్ ఇప్పుడు ఒక ఆకర్షణీయమైన ప్యాక్‌లో వస్తోంది. దీనిలోని చెదిరి వ్యాప్తిచెందే ప్రత్యేకమైన పదార్థం, నోటిలో నలుమూలలా ఇట్టే వ్యాపించి, దంతక్షయాన్ని కలిగించే సూక్ష్మ జీవులను నిర్మూలించి, నోటి నుంచి దుర్వాసన రాకుండా కాపాడుతుంది. సూపర్ ఫ్రెష్ బినాకా టాప్ మీ నోటిని మరింతగా శుభ్రం చేస్తూ, మీ నోటి శ్వాసను పూర్తిగా తాజాగా ఉంచుతుంది...ఆ తాజాదనాన్ని అనుభవించండి నేడే.



RCA/BT-1-83-85 TL

సూపర్ ఫ్రెష్
బినాకా టాప్
టూత్‌పేస్ట్
మీకు సంపూర్ణ నోటి రక్షణనిస్తుంది


చి: బావగారూ!

రం: వాకిట్లో అడుగుల చప్పుడు వినబడుతుంది. పార్టీ లెవరైనా వస్తున్నారేమో—నోరు మూసుకుని లోపలకు వెళ్ళు.

విశాలాక్షి: (ప్రవేశించి) నమస్కారం!

రం: రండి.

వి: నా పేరు విశాలాక్షి!

రం: కూర్చోండి.

వి: మా దీ ఊరే.

రం: ముందు కూర్చోండి...ఫరవాలేదు.

వి: ఈ ఊరే కాబట్టి కూర్చోవటానికి మొగమాట పడుతున్నాను అనుకుంటున్నారేమో? నాకు అలాంటి మొగమాటాలు ఏవీ లేవు... కావాల్సింది అడిగి పుచ్చుకోవటమే నాకు అలవాటు, ఆనందంకూడా!

రం: అలాంటి వాళ్ళంటే నేనూ లైక్ చేస్తాను. ఇంతకీ మీకు నేను ఏ విధంగా సహాయం చేయగలనో చెప్పనే లేదు.

వి: నా పేరు విశాలాక్షి అన్నాను గదా... నా భర్తపేరు సత్యనారాయణమూర్తి. కాంట్రాక్టులు చేస్తుంటారు. మొన్న మన ఊరి బయట మురుక్కాలవ మీద బ్రిడ్జి కట్టిస్తే ముచ్చటగా మూణ్ణాళ్ళకే ఓ గట్టి వానకు కొట్టుకుపోయింది చూడండి... అది కట్టించింది ఆ మహానుభావుడే!

రం: అలాగా పాపం! బాగా నష్టం వచ్చి ఉండాలి.

వి: మావారికేం రాలేదు లెండి. అప్పటికే బిల్లులన్నీ పాసయి డబ్బులు గూడా వచ్చేసినయి... పిచ్చివాళ్ళయింది పన్నులు కట్టిన ప్రజలే!

రం: అఫ్‌కోర్స్...

వి: ఇకపోతే...మావారిది కోనసీమ. వాళ్ళ నాయన ఇచ్చిన కొబ్బరి తోటలు చాలా ఉన్నాయి. అవిగాక ఇలాంటి బ్రిడ్జిలు కట్టి, ఇంకా అన్ని కొన్నారు! మాకా పిల్లలు లేరు. ఈ ఆస్తంతా అనుభవించ వల్సింది మేమిద్దరమే!

రం: అదృష్టవంతులు...మా కున్న ముగ్గురు పిల్లల్లో ఇద్దరికి రోజూ మందులు తేవటంతోనే మా జీవితం వెళ్ళిపోతోంది!

వి: (ఉలిక్కి పడ్డట్లుగా చూస్తూ) ఈయన గా రెవరు మధ్యలో ఇక్కడ?

రం: నా గుమస్తా లేండి... పెద్ద సంసారం... ఏదో బండిని పళ్ళ బిగువున ఈడుస్తున్నాడు.

వి: ఆయన ఎలా ఈడిస్తే నా కేం... ఇక్కడ ఇంకెవ్వరూ లేరు గదా అని నేను గడగడా రహస్యాలన్నీ చెప్పేస్తుంటే! ఇంకా నయం, మిగతావి కూడా చెప్పేయలేదు!

రం: ఎంత రహస్యమయినా సరే హాయిగా, నిస్సంకోచంగా చెప్పేయవచ్చు. ఒక్క మాటకూడా గడపదాటి బయటకు పోదు!

చి: (ప్రవేశించి) బావా! ఏవిటి గడపదాటి బయటకు పోదంటున్నావ్? అసలు మా అక్కయ్య పోయిం తరవాత ఇంకేం పోతే మాత్ర మేం... దాని కోసరం దిగులు పడటం ఎందుకు?

రం: చిరంజీవీ!

వి: అబ్బ! ఎంత చక్కగా దీవించారు. (చిరంజీవి చేతిలో గరిట చూస్తూ) అవునూ—లోపల సాంబారు పెడుతున్నారా... ఘు మ్మంటున్నది ఫస్టుగా!

చి: నమస్కారమండీ! మా బావగారు న న్నేం దీవించలేదు... నా పేరే చిరంజీవి... నేను సాంబారు పెడుతున్నమాట వాస్తవమే... అది మరిగిపోతున్నది... నేను వస్తా (లోపలికి వెళ్ళిపోతాడు)

వి: (ఒక్క క్షణం చిరంజీవి వెళుతున్న వైపే చూచి) ఆయనగారు గోదావరి మీద బ్రిడ్జి కట్టించా డన్నాను కదూ...

రం: అమ్మా! ఒక్క క్షణం ఆగండి. ఒక్క క్షణమంటే ఒక్క క్షణమే... ఇందాక మీ రన్నది గోదావరి కాదు, తల్లీ, ఊరి బయట మురుక్కాలవ!

వి: ఈ ఊరికి అదే కదయ్యా గోదావరి!

రం: అలాగా... అయితే కానీయండి...

రం: మీరు వచ్చిన పని చెప్పనే లేదు...

వి: నాకు విడాకులు ఇప్పించాలి, లాయర్‌గారూ! ఒక్క మాటలో చెప్పాలంటే మీ ఫీజెంత?...మీ కెన్నాళ్ళ టైమ్ కావాలి!

రం: (అధాట్టుగా) విడాకులా?

వి: అవును...అక్షరాలా!

రం: కారణం!

వి: విడిపోవా లనిపించింది-అంతే!

రం: ఊరికినే భర్తనుండి భార్యకు విడిపోవా లనిపిస్తుందా—కారణం

లేకుండా!

వి: ఆయన పద్ధతులు నాకూ, నా పద్ధతులు ఆయనకూ నచ్చనప్పుడు విడిపోక ఏం చేయాలి?

రం: పద్ధతులు...అంటే!

వి: పద్ధతులే!

రం: అవేనండీ... ఆయనవి మీ కేం నచ్చలేదు; మీవి ఆయన కేం నచ్చలేదు?

వి: చెబుతాను గాని, మీరు కేసు తీసుకుంటున్నారా?

రం: బిందెకు చిల్లి పడింది—చింతపండు పెడతాం. ఇంకాస్త పెద్దద యింది... గుడ్డ ముక్కను సన్నగా మలిచి ఆ కన్నంలో నీరు కారకుండా అడ్డం పెడతాం. ఇంకా పెద్ద దయింది— మాటేస్తాం...

వి: ఇంకొకసారి పడింది—మార్చేస్తాం!

°ఎం: మన ఆడవాళ్ళూ అంతేనండి!

రం: అదే నేను చెప్పేది... ఏ స్టేజ్‌లో ఉంటే ఆ స్టేజ్ ట్రీట్‌మెంట్ ఇవ్వాలి!

వి: భార్యాభర్తల మనే మా దాంపత్యానికి ఇప్పటికి ముప్పయి ఆరు సార్లు మాటేయించాను... ఇక విడిచి పోక తప్పదు!

రం: మీ వయ సెంత!

వి: విడాకులకు వయను తెలును కోవటం ముఖ్యమా?

రం: మీరు ఆశిస్తున్న ఏ సుఖం ఆయ న్నుండి పొందలేక పోతున్నారో ఋజువు చేయాల్సిన బాధ్యత మీది!

వి: నేను సర్వం పోగొట్టుకున్నాను... నాకు సుఖమే లేదు!

రం: మీరు °సినిమాల్లో డైలాగులు చెప్పవద్దు. జరిగిన సంఘటనలు చెప్పండి. కేసులో బల ముందో, లేదో నేను చెబుతాను!

వి: నాకు పెళ్ళయి ఆరు సంవత్సరాలయింది... నేను ఆరు సంవత్సరా లయింది ఆయన దగ్గరకు వచ్చి. నేను వచ్చిన రోజుకూ—ఈ రోజుకూ ఆయనలో చాలా తేడా కనబడుతోంది.

రం: (ఎగతాళిగా) వయస్సులోనా?

వి: కాదు!... మొదటి సంవత్సరం ఆయన నన్ను నేలమీద నడవ నీయలేదు. రెండో సంవత్సరం నేను నడిచినా బాగుండలేదు అని అన్నారే గాని, వారించలేదు. మూ డో సంవత్సరం ఆ మాటకూడా అనలేదు. అయిదో సంవత్సరంలో ఆయనకు డబ్బు సంపాదనలో ఆఫీ సే వైకుంఠమ యింది...

°ఎం: నాలుగో సంవత్సరమండీ!

రం: °సింహాద్రీ! నువ్వు మెదలకుండా కూర్చో... చెప్పండి!

వి: ఇక... ఇప్పుడు ఆయన ఇంట్లో ఉంటే నే నుండను; నే నుంటే ఆయన ఉండరు!

రం: ఎందుకని!

వి: ఎందుకనీ అంటే జరుగుతున్న దది!

రం: మనం ఇప్పుడు మాట్లాడుకుంటున్నాం, అనుకోవటం నిజం. కానీ, ఎందుకు మాట్లాడుకుంటున్నామోకూడా తెలుసుకోవాలి!

వి: డైవర్స్ కావాలనేది పాయింట్!

రం: ఎందుకు కావాలీ అనేది కేసుకు ఫౌండేషన్!

వి: మా ఇద్దరికీ పడక పోవటమే కారణం!

రం: మేడమ్!

వి: విశాలాక్షి!

రం: విశాలాక్షిగారూ! ఎందుకు పడటం లేదూ అంటున్నాను!

వి: మీరు లాయరా, కాదా?

రం: అవును గనకనే ప్రశ్నలు వేస్తున్నాను. మీకు విడాకులు కావాలి—అవునా?

వి: అవును!

రం: మీకు మందు కావాలీ అనుకుంటే మీ కున్న బాధలన్నీ డాక్టర్‌కు చెప్పుకోవాలి.

వి: రోగ మేమిటో నిర్ణయించ వల్సింది డాక్టరు పని!

రం: రోగి సహాయం లేకుండా డాక్టర్ ఏఁవీ చేయలేడు! అడిగిన వాటికి సూటిగా సమాధానం చెప్పండి.

వి: ఓకె!

రం: ఈ మధ్య కాలంలో మీరు మీ భర్తతో మాట్లాడి ఎంతకాల మయింది?

వి: మాట్లాడుతున్నంత మాత్రాన డైవర్స్ ఇవ్వరని ఏంలేదు గదా!

రం: మీరు సామాన్యంగా పోట్లాడుకుంటారా?

వి: అసలు మాట్లాడుకుంటే గదా!

రం: ఆయన తరచూ మిమ్మల్ని తిడుతుంటారా? మీరు చే సే ప్రతి పనిలోనూ లోపాలు ఎత్తి చూపిస్తుంటారా?

వి: లేదు!

రం: కొడుతుంటారా?

వి: కొడితే, దెబ్బలు తిని నోర్మూసుకు పడి ఉండేటందుకు నే నేం దద్దమ్మను గాను!

రం: మళ్ళీ అడుగుతున్నాను—ఆ ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పండి. కొట్టారా ఎప్పుడైనా?

వి: లేదు!

రం: మీరు అడిగింది ఎప్పుడైనా కొన నన్నారా?

వి:ఆయనెవరు కొననననేటందుకు... డబ్బున్న బీరువా తాళం చెవులు నా దగ్గరే ఉంటాయి.

°ఎం: అమ్మా! క్షమించాలి! ఆయనకు నయంగాని రోగమేమైనా ఉన్నదేమో మా లాయరుగారికి చెప్పండి... క్షణాలమీద కేసు తేలిపోతుంది!

వి: ఇంకా వందేళ్ళూ బ్రతుకుతాడు... ఉక్కు శరీరం ఆయనది!

రం: ఆయనకు మరో స్త్రీతో సంబంధ మున్నదా?

వి: శ్రీరామచంద్రుడు... బయటకు వెళితే తలకూడా ఎత్తడు!

°ఎం: మరి ఆయన్ను చూ స్తే భయం దేనికి మీకు... చంపేస్తా నంటాడా? పోలీసు రిపోర్టిద్దాం—మన లాయర్‌గారి అతి ముఖ్య స్నేహితుడే ఈ ఏరియాకు సర్కిల్ ఇన స్పెక్టర్!

వి: నాకు అలాంటి భయాలేం లేవు... ఆయన నన్ను చంపడు; చంపలేడు!

°ఎం: అయితే, హాయిగా కాపురం చేసుకోక ఈ గొడవ దేనికి, తల్లీ!

వి: మీరు కా సేపు మాట్లాడకుండా కూర్చుంటారా...ఏఁవండీ, లాయర్‌గారూ! మీ ఉద్దేశ్యంకూడా అదేనా?

రం: కేసులో బలం లేదు... కోర్టులో వీగిపోవటం ఖాయం. పోనీయ్... మరో ప్రశ్నకు సమాధానం చెప్పండి. మీరు మరొకరి నెవరినైనా ప్రేమించారా? పెళ్ళి చేసుకోవా లనుకుంటున్నారా?

వి: ఇంతవరకూ అలాంటి ఆలోచన లేదు!

రం: సారీ, మేడమ్!


వి: అంటే నేను ఎవడితోనో లేచిపోతేనో, ఆయన దేన్నో ఉంచుకుంటేనో...మీరు నాకు విడాకులు ఇప్పించగలరు; లేకపోతే ఇలా నానా అవస్థలూ పడుతూ ఒకే కొంపలో పడి ఉండవల్సిందే. అంతేనా? సుఖంగా, హాయిగా విడిపోదా మనుకున్నవాళ్ళకు దారే లే దన్నమాట!

రం: లేదు!


వి: ఓ మంచి ఫలితం రావాలీ అంటే ఏదైనా తప్పుడు పని చేయక తప్పదు!

రం: విడాకులు మంచి ఫలితమా?

వి: నాకు మంచి ఫలితం కిందే లెఖ్ఖ... నే నీ బంగారు పంజరంలో చిలకలా ఎటూ కదలలేక ముక్కుతూ మూ లుగుతూ పడి ఉండలేను... నాకు స్వేచ్ఛ కావాలి...



# తలనొప్పి లెన్నెన్నో



# చికిత్స ఒకటి!

# అనాసిన్

## దీన్లో బాధనివారణశక్తి ఎక్కువగా ఉంది

వెంటనే ఉపశమనం యివ్వడం కోసం అనాసిన్‌లో, ప్రపంచమంతటా డాక్టర్లు ఎక్కువగా సిఫార్సు చేసే బాధానివారక ఔషధాలు మరింత ఎక్కువగా ఉన్నాయి.

తలనొప్పి, జలుబు, పడిశెం, ఫ్లూ, నడుం నొప్పి, కండరాల నొప్పి, పంటి నొప్పి, వీటికోసం చాలా బాగా పనిచేస్తుంది.

కేవలం అనాసిన్ పైనే విశ్వాసం ఉంచండి.

ఇప్పుడు సురక్షితమైన
ఫాయిల్ ప్యాకింగ్‌లో




భారతదేశపు నం.1 నొప్పిని నివారించే ఔషధం

* Licensed user of T.M.: Geoffrey Manners & Co. Ltd.

GM-2-84 TL


రం: ఎలాంటి స్వేచ్ఛ కావాలి?
వి: పచ్చటి పొలాల మీద ఎగురుతూ తిరిగే పక్షినవ్వాలి!
రం: సాంఘిక కట్టుబాట్లను కూడా లెక్క చేయకుండానా? మీరు ఆడవారు... మీకు హద్దులున్నాయి కొన్ని!
వి: నేను తెలిసి ఏ తప్పుడు పనీ చేయలేదు... చేయనుకూడా!
రం: గుడ్...
వి: నా మీద మరొకరి పెత్తనం నసేమిరా సహించను... చచ్చినా అంగీకరించను. అది నా తిరుగులేని నిర్ణయం!
రం: రేపు సాయంత్రం ఇదే టైమ్‌కు ఇక్కడకు రండి... నేను ఈ లోగా ఆలోచించి చెబుతాను!
వి: ఆలోచించేందుకు ఏమున్నది? నాకు డైవర్స్ కావాలి. మీరు ఇప్పిస్తారా ఇప్పించండి; లేదా ఈ వీధిలోనే సవాలక్ష మంది ప్లీడర్లున్నారు... ఎవ్వరో ఒకరు ఆ పని చేయగలరు!
రం: రేపు సాయంత్రం గానీ మీ ఈ ప్రశ్నకు నా నుండి సమాధానం రాదు!
వి: మంచిది. వస్తాను... నమస్కారం!
రం: నమస్కారం!
(చిరంజీవి ప్రవేశిస్తాడు)
చి: బావగారికి విడాకుల కేసులు తెగ వస్తున్నాయి. చూడగా చూడగా ఈ సిటీలో ఈయనే విడాకుల స్పెషలిస్ట్ అయ్యేలా ఉన్నాడు!
రం: చిరంజీవీ!
చి: ఇంతకీ, బావగారూ, ఈవిడగారికి భర్తనుండి ముక్తి దొరికినట్లేనా?
సిం: చిరంజీవి బాబూ... మీ బావగారి చేయి ఉన్నది చూచావూ...
చి: ఆ! నిక్షేపంగా! అందుకే గదా... ఆడా మగా ఎడా పెడా వస్తున్నది... చేయి పడిందో సంసారం హరీ... ఆవిడకు ఆవిడా, ఆయనకు ఆయనా విడిపోయి మళ్ళీ జన్మలోకూడా కలవటానికి వీల్లేకుండా... ఇద్దరి మధ్య ఇనప గోడ కట్టేస్తాడు. మొన్నటికి మొన్న ఏమైందో తెలుసా, సింహాద్రీ!
సిం: చెబితే గదా, మహాప్రభూ, తెలిసేందుకు!
చి: ఇలాగే ఓ విడాకుల కేసు తగిలిందయ్యా, బాబు, చాలా గమ్మత్తు కేసు...
సిం: ఎప్పుడూ... నేను లేనా?
చి: మీ చిన్నమ్మాయిగారి పెద్దబ్బాయికి కడుపులో నొప్పి వచ్చిందని పెద్దమ్మాయిగారి చిన్నబ్బాయి వచ్చి చెబితే చంకలో గొడు గెట్టుకొని ఇంటికి పరుగెత్తు కెళ్ళావ్ చూడు—అదుగో అప్పుడు...
సిం: ఏమైంది?
చి: చీకటి... చీకటి...చుట్టూ చీకటి... కీకారణ్యం... జుట్టు విరబోసుకుని నృత్యం చేస్తున్నట్లుగా చెట్లు... చెట్లమీద దయ్యాల పెళ్ళికి సన్నాయి మేళంలా గుడ్లగూబల మూలుగులు... చుట్టూ చీకటి... భయంకరమైన చీకటి. ఒక వైపున చెట్ల వెనకనుంచి నక్కల కూతలు. మరో వైపునుంచి దయ్యాల గోల.
సిం: చిరంజీవి బాబూ! దయ్యాల కథలు నాకు చెప్పవద్దయ్యా! ఆంజనేయా... ప్రసన్నాంజనేయా...
చి: ఆ దయ్యాల నడుమ ఓ ఆడమనిషి... అమాయకురాలు. అందగత్తె. కన్నెత్తి చుట్టూ ఏమున్నదోకూడా చూడటానికి ఇష్టపడని ఓ పతివ్రతామతల్లి... వింటున్నావా?
సిం: నిజంగానా, చిరంజీవి బాబూ, ఆ అడవిలోకి అర్ధరాత్రిపూట ఎందుకు వెళ్ళిందయ్యా ఆమె... నాకు తెలియక అడుగుతాను?
చి: చెప్పింది విను. వెళ్ళిందే అనుకో...
సిం: హమ్మయ్య... బతికించావ్... అనుకోవటమే గదా... అనుకుంటాను.
చి: అసలు వెళ్ళినా ఏమీ కాదయ్యా... అక్కడ ఉండేది పులులు... సింహాలు... కొండ చిలువలు... దయ్యాలు... అయినాకూడా తమ జోలికి వస్తే కాని మరొకరికి అన్యాయం చేయవు అవి... కానీ, ఆమె దురదృష్టం... ఆమె నడుస్తున్నది అలాంటి కీకారణ్యం కాదే. అర్ధరాత్రి కాదే...
సిం: మరి...
చి: సాయంత్రం అయిదు గంటలప్పుడు మన ఈ పట్టణానికి నట్ట నడుమ మెయిన్‌రోడ్డుమీద నడుస్తున్నది ఆమె తల వంచుకుని. భర్త లేడు ఇంట్లో. బయట పనుంది పొద్దు పోయిందాకా రానూ అని కబురు చేశాడు. ఏమీ తోచక పక్కింటి పిన్నిగారిని సినిమాకు వస్తారా అని అడిగింది. మా ఆయనకు జలుబు చేసింది... ఇంట్లోనే ఉన్నారు, నేను రాలేను అంది. ఎదురింటి శకుంతలమ్మ నడిగింది... మా

అమ్మాయి అత్తగారింటి నుంచి ఇవాళే వచ్చింది. రాలేను అన్నది. ఎదమింటి యశోదమ్మ నడిగింది. మాఅమ్మాయికి ఏడో నెల వచ్చింది. పిన్నిగారూ. ఏ క్షణాననైనా నొప్పులు మొదలవ్వ వచ్చు—నేను రాలేను. ఏవీ అనుకోవద్దు అన్నది... వెనకింటి వెంకాయమ్మ నడిగింది... అప్పడాలకు పిండి తడి పెట్టుకున్నాను—ఒత్తుకోవాలీ అన్నది!

సిం: మన ఆడవాళ్ళూ అంతేనండి... కాస్త టైమ్ దొరికితే చాలు... అప్పడాలకు పిండి తడి పెట్టేస్తారండి!

చి: అయ్యా! ఈ ప్రజా స్వామ్య భారతదేశంలో మ్యాట్నీ సినిమాకు ఎవ్వరూ తోడు రాకపోయినా వెళ్ళటానికి నా కేపాటి భయం అని విర్రవీగిపోయి ఆ ఆడకూతురు ఇంటికి తాళం పెట్టి సినిమాకు వెళ్ళిందయ్యా. సింహాద్రీ!

సిం: అమ్మమ్మ! ఒక్కతే... మన ఆడవాళ్ళయితే అలా ఒంటరిగా ఎప్పుడూ వెళ్ళరండి!

చి: వెళ్ళిందా... వెళ్ళి సినిమా చూసింది. చూసి బయటకు వచ్చింది. సరిగ్గా ఇంటికి నడిస్తే పది నిమిషాలు... మహా రద్దీగా ఉన్న ఆ రోడ్డెక్కింది... రోడ్డు వారగా పేవ్‌మెంట్‌మీద తల వంచుకు నడుస్తున్నది. నే నిందాకనే చెప్పాగా అది కీకారణ్యం కాదు... అర్ధరాత్రి కాదు... పులులు లేవు... తోడేళ్ళు లేవు... సింహాలు లేవు. అందరూ మనుష్యులే. అందరూ మనుష్యులే. రిక్షాలు. ఆటోలు... కార్లు. సరిగ్గా ఆమె పక్కగా వచ్చి ఓ ఆటో ఆగింది. ఠక్కున అందులోకి ఆమెను లాగారు ఇద్దరు మగవాళ్ళు. ఝుంయ్‌న ఆటో వెళ్ళిపోయింది... పాపం! ఆ ఆడకూతురు నోరు తెరచి అరుద్దామంటే పెదవి కదవనిస్తేనా? రోడ్డుమీదే పోయే జనానికి చేతుల్తో సెగ చేద్దామంటే చేతులు కదలనిస్తేనా... ప్రాణం పోతే పోయిందని కిందకు దూకేద్దామనుకుంటే కాలు కదల నిస్తేనా?

సిం: అప్పుడేమయింది. చిరంజీవి బాబూ. ఆ అమ్మాయి పని!

చి: ఏమౌతుంది... నలుగురు రాక్షసుల మధ్య పడ్డ ఆ ఆడకూతురు బతుకేమౌతుంది—అదే అయింది. మరునాడు ఇంకా తూరుపు తెల్లవారక ముందే సర్వం కొల్లగొట్టబడగా. అదే రోడ్డుమీద ఓ లైటు స్తంభం పక్కగా మరో ఆటో తీసుకు వచ్చి చిరిగిన పాత గుడ్డల మూటలా ఆమెను విసిరి వేసి వెళ్ళిపోయింది!

సిం: పాపం!

చి: అదే సాయంత్రం ఆవిడగారి మొగుడనబడే మగ మనిషి ఈ రంగనాథస్వామి వారి వద్దకు వచ్చి—అయ్యా నాకు విడాకులు కావాలీ అన్నాడు!

రం: చిరంజీవీ!

చి: పెద్దగా గొంతు చించుకు అరిచినంతమాత్రాన నిజాలు అబద్ధాలు కావు. అబద్ధాలు నిజాలు కావు.

రం: చిరంజీవీ... చిరంజీవీ!

చి: నువ్వే న్యాయాధిపతి వైతే ఈ కేసుకు తీర్పేమిటి... చెప్పు. నీ తీర్పేమిటి... నువ్వేం తీర్పిస్తావో చెప్పు!

రం: ఇక్కడనుంచి ముందు నువ్వు లోపలికి వెళ్తావా. లేదా?

చి: (బతిమాలుతున్నట్లుగా) బావా! న్యాయవాదివి నువ్వు. నిజం చెప్పవలసిన వాడివి నువ్వు. న్యాయం చెప్పవలసిన వాడివి నువ్వు... జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ద వల్సిన వాడివి నువ్వు...

సత్యనారాయణమూర్తి: (ప్రవేశించి) క్షమించాలి. నా పేరు సత్యనారాయణ మూర్తి! నమస్కారం. ఏదో కేసును గురించి సీరియస్‌గా వాదించుకుంటున్నట్లున్నారు!

రం: నమస్కారం... రండి!

చి: అయ్యా! మీ దీ విడాకుల కేసేనా?

స: అలాంటిదే!

చి: ఇంకేం... రంగనాథస్వామీ! కంగ్రాచ్యులేషన్స్.

రం: షటప్... గెటౌట్ ఫ్రం హియర్!

చి: బావగారూ! గెటిన్ అనమని ఎప్పుడో చెప్పాను.. వస్తాను. గుడ్ లక్.

రం: వాడు మాబావమరిది లెండి. కొంటెకోణంగి. నా దగ్గర మహా చనువు. కూర్చోండి ముందు మీరు.

స: (కూర్చుంటాడు)... థాంక్స్...

రం: చెప్పండి!

స: కొద్ది సేపటి క్రితం విశాలాక్షి మీ దగ్గర కొచ్చింది... అవునా!

రం: విశాలాక్షా! ఆఁ ఎస్... ఎస్... ఎస్... అవును!

స: భర్తనుండి విడాకులు కావాలన్నది గదా... ఆ భర్తను నేనే!

రం: ఐసీ...

స: మీరు ఆమె కేసుని టేకప్ చేస్తున్నారా?

రం: నేను ఆమెకు చాలా చెప్పి చూచాను. తను పట్టిన కుందేటికి మూడే కాళ్ళు అనే మనిషిలా ఉన్నది. అసలు ఇది తగదు అన్నాను. కేసులో బలం లేదు అన్నాను. ఊహూఁ... వింటేనా? నేను గాకపోతే ఈ పట్టణంలో సవాలక్షమంది లాయర్లు ఉన్నారు అన్నది. అప్పుడు లాయర్‌గా నే నేం చేయాలి?

స: కేసు తీసుకున్నా రన్నమాట!

రం: రేపు చెబుతాను రమ్మనమన్నాను. అవును... మీ కేమైనా అభ్యంతరమా?

స: అబ్బబ్బే... నా కదేం లేదు... కాని. ఒక్క సంగతి మీకు చెప్పి వెళ్దామని వచ్చాను.

రం: ఏమిటి?

స: ఆమె చెప్పింది...

రం: నిజమా?

స: అవును. మాస్టారూ... ఆమె పిచ్చిది.. ఆమెకు పిచ్చెక్కింది... ఆవిడ చూచిన లాయర్లలో మీ నెంబరు మూడు వందలు దాటి ఉంటుంది!

రం: ఐసీ...

స: ఆమెను మీరు సీరియస్‌గా తీసుకోబోకండి... కేసు టేకప్ చేసి కోర్టులో కాగితాలు ఫైల్ చేసి నానా యాతన పడ్డా...మళ్ళీ ఆమె మీ దగ్గరకు వస్తుందనే నమ్మకం లేదు. మహా అయితే నాలుగు సార్లు మీ చుట్టూ తిరిగి మరో లాయర్ ఇంటికి వెళుతుంది.

సిం: విశాలాక్షిగారికి పిచ్చంటే నమ్మడం చాలా కష్టం. సార్!

రం: నాకూ ఆలాగే అనిపిస్తోంది.. నేనూ కనిపెట్ట లేకపోయాను!

స: మీ కేమిటి. సార్! ఆమెతో ఆరేళ్ళ బట్టీ కాపురం చేస్తున్న నాకే ఆమె పిచ్చిదానిలా కనబడటం లేదు!

రం: మీరు ఆమెకు పిచ్చి అని ఎలా నిర్ణయించుకున్నారు?

స: కనబడ్డ లాయర్ దగగరికల్లా వెళ్ళి విడాకులు కావాలనటమే!

రం: నిజంగా కోరుకుంటున్నదేమో!

స: మీ ఇష్టం... ప్రయత్నిస్తానంటే...ప్రయత్నించండి.

రం: ఇంకా ఏమైనా మార్పులున్నయ్యా ఆమెలో!


స: అతిగా వాగుతుంది!

సిం: నిజమేనండీ... నాకూ అలాగే అనిపించింది!

స: ఆమె మేకప్ చూచారుగాదా... పాతికేళ్ళున్నా. పద్దెనిమిదేళ్ళ బాలాకుమారినే అనుకుంటుంది.

రం: ఈ రోజుల్లో చాలా మంది ఆడవాళ్ళు అలా ఉండాలనే అనుకుంటున్నారు!

స: అదేం కాదు... రెండు సంవత్సరాల క్రితం వరకూ ఆమె వంట ఇంట్లో



నుంచి బయటకు వచ్చింది కాదు. పాత వెండి రూపాయంత కుంకుమ బొట్టు... గోచీ పోసి కట్టుకున్న కంచి పట్టుచీర... ఇదీ అవతారం. ఇప్పుడు...

°ఎం: వేషం మారి స్తేనే పిచ్చి దనుకుంటే ఎలా, సార్!

స: ఆమె తప్పుడు పనులు చేస్తున్నదో, లేదో నా కయితే తెలియదు గాని... ఒక్కొక్కసారి రోజుల తరబడి ఇంటికి రాదు.

రం: ఎక్కడికి వెళుతుంది?

స: రాత్రి రాలేదనుకోండి... ఉదయాన రాగానే అడిగితే—ఓ మాంచి మిత్రుడు సినిమాకు వెళ్దాం అన్నాడు, కాదనలేక పోయాను. సినిమా అయి పోయిం తరవాత ఇప్పు డంత దూరం మీ ఇంటికి ఏం వెళతావులే మా ఇంటికి వెళ్దాంరా అన్నాడు. వెళ్ళాను ఏం చేయాలి మరి అంటుంది—మూ డు రోజుల తరవాత వచ్చిందనుకోండి—ఎవరో స్నేహితుడు కనబడి సరదాగా నాగార్జునసాగర్ వెళ్దాం అన్నాడు. వెళ్ళాను అంటుంది. పది రోజులు కనబడకపోతే ఢిల్లీయో, బొంబాయో, కాశ్మీరో వెళ్ళాను అంటుంది—ఇదీ వరస! ఏ రోజు ఇంటికి వస్తుందో, ఏ రోజు ఇంటికి రాదో ఆ పై నున్న భగవంతుడికే తెలియాలి.

రం: రియల్లీ సీరియ స్...

స: అయినా, భరించక తప్పదు.

°ఎం: ఎందుకు భరించా ల్సార్. అదే మాఆడవాళ్ళయితేనా గొంతు పిసికి చంపే సి ఎవరికీ కనబడకుండా పూడ్చి పెట్టే సేవాడిని. ఇంకెం దుకు... మాలాయరుగారు కేసు తీసుకుంటారు. మీరు నిశ్చింతగా ఉండండి!

స: పెళ్ళి చేసుకున్న ఆడదానికి విడాకు లివ్వటం అంత తేలిక్కాదు, మాస్టారూ!

చి: (ప్రవేశిస్తాడు) ఎందుగ్గాదు... మీరు ఊ అంటే మూ డు నిమిషాల్లో తెంపేస్తారు మీ బంధాన్ని మా బావగారు!

స: బంధాలు తెంపటం తేలికే, నాయనా... కలవటమే కష్టం.

రం: ఆల్‌రైట్!... మీ భార్య అలా చేస్తుంటే ఎన్నాళ్ళు భరించగలరు?

స: ఆమెను పెళ్ళి చేసుకున్నది నేను ఆరు సంవత్సరాల క్రితం... అందులో నాలుగు సంవత్సరాలు నా అడుగులకు మడుగు లొత్తుతూ నాకు సర్వ సౌఖ్యాలు అందించింది. అటువంటి దాన్ని మతి స్థిమితం లేక ఏవో పిచ్చి పనులు చేస్తున్నదని రోడ్డుమీదకు గెంటే స్తే దాని గతేం కావాలి? దారినపోయే జనం రాళ్ళు విసురుతారు. తన్ని తగలేస్తారు. నేను చేయవల్సిన పని అదేనా? నేనే తన సర్వస్వమని నమ్మి, నా అన్న వాళ్ళందరినీ వదిలి నా దగ్గరకు వచ్చిన దానికి నేను చేయవల్సిన పనా అది చెప్పండి!

°ఎం: పోనీయ్... గదిలో పెట్టి బంధి స్తే!

స: ఇంత విషం తాగి చ స్తే పాపం ఎవరిది... ఆమె జీవితం అంత మివ్వటానికి కారణం ఎవ్వరవుతారు? నేను... నేను కాదా?

రం: ఆవేశ పడబోకండి, సత్యనారాయణమూ ర్తిగారూ!

స: నేనేం ఆవేశ పడటం లేదు. ఏం చేయాలో తెలియక ఆవేదన పడుతున్నాను!

చి: అయ్యో! దీని కొకటే మందు।.. మీరే ఆమెను వదిలి పెట్టకుండా వెంట ఉండి అన్ని ఊళ్ళూ తిప్పండి. ఆమె ఏం చేయమంటే అది చేయండి. ఆమె ఏం చేస్తానన్నా చూస్తూ ఊరుకోండి. అయితే, లాయర్లకు అలా కేసులు నాశనమయి పోవటం ఇష్టముండక పోవచ్చు!

రం: చిరంజీవీ! నీకు సంబంధం లేని విషయాలల్లో తల దూర్చవద్దని నీకు లక్ష సార్లు చెప్పాను...

చి: అయ్యో! నా సలహా అది... గుడ్‌బై. వస్తా! (లోపలకు వెళ్ళిపోతాడు)

రం: చెప్పండి, మూ ర్తిగారూ! న న్నేం చేయమంటారు?

స: ఏమీ వద్దు.. ఒక్క చిన్న సహాయం చే సి పెట్టండి... కేసును కోర్టు దాకా తీసుకు వెళ్ళబోకండి!

రం: ఆమె కాదంటే!

స: కాగితాలు తయారు చేస్తున్నాను అని చెప్పండి... కేసు నడుస్తున్నదనే చెప్పండి... డైవర్స్ వస్తుందనే చెప్పండి... చూద్దాం... ఈ లోగా

అభిమాన పాఠకులకు ఆనందాల హరివిల్లు
యద్దనపూడి సులోచనారాణి
సరికొత్త తైరెక్స్ నవల
మనోభిరామం
మనోభిరామం
మనోభిరామం
మనోభిరామం
వెల: రూ. 15/-
చదివారా?
మీ దగ్గరలో వున్న పుస్తక విక్రేతనడగండి. లేకుంటే తెప్పించి పెట్టమనండి. వీలు కాకుంటే రు5/- ఎమ్.ఓ. చేయండి. మిగతా రూ.10/-లకి వి.పి పెట్టి పంపిస్తాము.
ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
3237, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-500 003

**SSR TUTORIAL COLLEGE**
(Founded by Late Sri K. Venkateswara Rao)

**SSR GIRLS STUDY CENTRE**
Bank Street, Hyderabad - 500 001

impart intensive coaching for

**COMMON ENGINEERING/MEDICAL ENTRANCE TEST '85.**

**ADMISSIONS IN PROGRESS**


Regular classes commencing
12th and 15th April 1985

for POSTAL TUTION for those who can not attend our classes for the above and B.A./ B.Com. External (Osm)'85.

write to **DIRECTOR,**
**SSR COLLEGE OF CORRESPONDENCE COURSES**
Devkamahal, Bank St. Hyd. Ph. 556526.

ట్రీట్‌మెంట్ వలన ఒక దారికి రావచ్చు...

రం: ఓ కె.
స: థాంక్స్యూ! మరి వస్తాను... నమస్కారం!
రం: మంచిది... వెళ్ళిరండి!
(సత్యనారాయణమూర్తి బయటకు వెళ్ళిపోయాడు. రంగనాథం లేచి లోపలికి వెళ్ళాడు. చిరంజీవి స్టేజీ మీదకు వస్తాడు.)
చి: ఇట్లా వచ్చిన కేసును అట్లా తన్నుకు పోయాడు గదయ్యా ఈ పెద్ద మనిషి. °సింహాద్రీ!
°సిం: పోనీయండి. బాబూ! ఆయన సంసారం బాగు పడుతుందనే ఆశిస్తున్నాడు... మనమూ ఆశీర్వదిద్దాం!
చి: అది సరే! మరి లాయర్ గారి ఫీజో... ఇద్దరి దగ్గర గుంజితే సరి... కేసు తీసుకున్నందుకు ఆమె దగ్గరా, సాగతీసినందుకు ఈయన దగ్గరా!
°సిం: ఒక్క దెబ్బకు రెండు పిట్టల్లాగానా... కానీ, అన్యాయం కదండీ!
చి: ఏం అన్యాయమయ్యా!
°సిం: నిజమైన లాయర్‌గా చేయ దగ్గ పని కాదు, బాబూ, అది!
చి: శిష్యుడికి ఉన్న జ్ఞానం గురువుకు లేకపోయె! కేసు వస్తే సరి తక్కున వప్పేసుకోవడమే... వెధవ డబ్బు కక్కుర్తి!
°సిం: ఒప్పుకోలేదు గదండీ!
చి: ఇదికాదు, లేవయ్యా! ఆ కేసు... అదే నేను చెప్పలా... ఈ సమాజంలో దుష్టశక్తుల కాళ్ళ కింద పడి నలిగిపోతే... ఆ పురుష పుంగవుడు ఆమె నుండి విడాకులు కోరాడే... ఆ స్త్రీ.. సడి ఎడారిలో, మండు టెండలో మంచినీళ్ళ కోసం ఆక్రోశిస్తున్న ఆమెకు బొత్తెడు నీడకూడా దొరక కుండా చెట్టును నరికి వేశాడే ఆ కేసు. అర్ధరాత్రి చీకటి దయ్యాలతో పోరాడుతున్న ఒంటరి స్త్రీకి సహాయం చేయవల సింది పోయి దీపాలార్పిన ఆ పెద్దమనిషి కోరిన విడాకుల కేసు...
రం: (లోపలినుంచి వస్తూ) చిరంజీవీ!
చి: ఇంకా అర్ధం కాలేదా? ఇరవై సంవత్సరాలు నెత్తిన పెట్టుకు పూజించిన భార్య గుండెలో గునపాలు దింపి నెత్తురు చిందించాడే. అతగాడు...
°సిం: ఎందుకు. చిరంజీవి బాబూ. మీ రావేశ పడుతున్నారు!
చి: °సింహాద్రీ! నీ కేం తెలుసు మీ లాయరుగారి సంగతి...ఆయన మనిషి కాదు—నరరూప రాక్షసుడు... విషకుంభం...
రం: చిరంజీవీ...చిరంజీవీ...
చి: నీ ఆవేశంలోనుంచి మానవత్వం పుట్టుకొస్తుందనే ఆశ నాకు లేదు. నీ నరాల్లో నుంచి విజృంభిస్తున్న రక్తం అమృత మవుతుందనే ఆశ నాకు లేదు.
°సిం: మీ రాగండి. బాబు...
చి: నువ్వాగు. °సింహాద్రీ! ఆలాంటి ఈయన లాయరా. న్యాయవాదా? ఈయన న్యాయం కోసం. ధర్మం కోసం వాదిస్తాడా? ఈయన మనిషా? అసలు ఈయన మనిషేనా?
రం: చిరంజీవీ! చంపేస్తాను నిన్ను...
చి: రండి. రంగనాథరావుగారూ. రండి... చంపండి. హూ. నా అక్కను చంపిననాడే నన్ను చంపారు... ఈ నాడు కొత్తగా చంపేదేమీ లేదు... మా అక్క చచ్చి బతుకుతోంది. నేను బతుకుతూ చస్తున్నాను!
°సిం: ఏమిటి మీ రంటున్నది?
రం: చిరంజీవీ! ముందు నువ్వు నోర్మూసుకొని లోపలకు వెళ్ళు!
చి: నా నోరు మూయించగలవు. మాఅక్క నోరు మూయించగలవు. నీ మీద ఆధారపడి బతుకుతున్న °సింహాద్రి నోరు మూయించగలవు. కానీ, ఈ ప్రపంచపు నోరు మూయించలేవు. ఏ సమాజంలో మాఅక్కయ్య ఘోరంగా వంచింప బడిందో ఆ సమాజపు నోరు... నువ్వు చచ్చినా. నేను చచ్చినా. ఆమె చచ్చినా...ఎవ్వరూ మూయలేరు.
°సిం: నాకు ఏమీ అర్థం కావడం లేదు. తలకాయంతా గజిబిజి అయిపోతోంది.
చి: ఘోరాతిఘోరంగా నలుగురికి బలయిపోయిన మాఅక్కయ్యను ఏ నాడు అమలాపురం నుంచి ఈయన ఇక్కడకు తీసుకు వస్తాడో ఆ నాడు ఈ సమాజం నోరు మూసుకుంటుంది... నేను నోరు మూసుకుంటాను... అన్యాయం నోరు మూసుకుంటుంది!
°సిం: బాబూ! నిజమా ఇది. బాబూ. నిజమా?
చి: (ఏడుస్తూ) అవును. °సింహాద్రీ. ఇది నిజం... పచ్చి నిజం. నేను చెప్పిన కథ మాఅక్కది. మాఅక్కయ్యే. °సింహాద్రీ. ఆమె మాఅక్కయ్య! ఇక ఆమె... తన భార్య కానే కాదు అంటూ పుట్టింటికి పంపింది ఈ పెద్ద మనిషే... ఈ లాయరే.. ఈ రంగనాథంగారే...
(లైట్సాఫ్-లైట్సాన్)
విశాలాక్షి: నమస్కారమండీ!
రంగనాథరావు: హల్లో! రండి. నమస్కారం. కూర్చోండి!
వి: ఏం నిర్ణయించుకున్నారు మీరు?
రం: (నవ్వి) మీరు రాత్రి నిద్ర పోయినట్లు లేదు.
వి: ఎందు కొచ్చిం దా అనుమానం మీకు? శుభ్రంగా నిద్రపోయాను... నిద్రమాత్ర వేసుకొని మరీ!
రం: మాత్రలు రోజూ వేసుకుంటుంటారా?
వి: ఆ ఇంట్లో ఉండే ప్రతి రాత్రీ మాత్ర లేకుండా నిద్ర పోలేను!
రం: అంత భయంగా ఉన్నదా ఆ ఇల్లంటే!
వి: దానికి పరాకాష్ఠేగదా విడాకులు!
రం: నే నొప్పుకోను...
వి: ఎందుకని?
రం: ఇలాగే విడాకులు పుచ్చుకుని. మళ్ళీ కలుసుకున్న కొన్ని కేసులు నాకు తెలుసు!
వి: వాళ్ళు పిచ్చివాళ్ళయి ఉంటారు.
రం: (నవ్వి) విడాకులు కోరే వాళ్ళంతా పిచ్చివాళ్ళే అంటాను.
వి: నేను పిచ్చిదాన్ననా మీ ఉద్దేశ్యం.
రం: జడ్జిమెంటు ఇచ్చేది అన్ని కోణాలనుంచీ కేసును పరిశీలించిన తరవాత!
వి: కాని. సత్యనారాయణమూర్తిగారు నన్ను ఎప్పుడో పిచ్చిదాని కింద లెక్క కట్టేశారు!
రం: (అమాయకంగా ముఖం పెట్టి) ఆయ నెవరు?
వి: మీ రేం లాయరండీ. బాబూ? చెప్పినవి మర్చిపోతే ఎట్లా... చట్టరీత్యా ప్రస్తుతం నా భర్తగా పరిగణింప బడుతున్న మనిషి ఆయనే గదా!
రం: వో... ఐ సీ... వారా!
వి: మీకు సహించని కూర ఏది?
రం: వంకాయ!
వి: దాన్ని. అన్నంతో పాటు వడ్డిస్తే ఏం చేస్తారు?
రం: పారేస్తాను.
వి: విడాకులూ అంతే. మీరు కూర కాబట్టి పారేస్తా మన్నారు. నాకు ఆయన మొగుడు కాబట్టి విడాకులు ఇస్తాను అంటున్నాను...
రం: (నవ్వుతూ) నాకు కొత్తిమేరాకు అంటే పరమ అసహ్యం.. కానీ పెళ్ళయిం తరవాత లొట్ట లేసుకుంటూ మరీ తింటున్నాను! భార్య భర్తల మధ్య అవగాహనలు, అర్ధం చేసుకోవటాలు. సర్దుకు పోవటాలు అవసరం!
వి: అవన్నీ అవ్వగా తల బొప్పి కట్టింది.
రం: నా మీద నమ్మక మున్నదా మీకు?
వి: కేసు గెలిస్తే!



రం: కేను లేకుండానే చేద్దా మనుకుంటున్నాను... మీరు ఇష్టపడితే!
వి: (లేచి నిలబడుతూ) నమ స్తే... వస్తాను!
రం: అదేఁవిటీ. కూర్చోండి!
వి: నేను ముందే చెప్పాను... మీరు గాకపోతే వందలమంది లాయర్లు ఉన్నారు అని. మాటలతో కాలయాపన దేనికి...
రం: మీరు తప్పదంటే కేసు తీసుకుంటాను. సరేనా!
వి: దెన్... ఆల్‌రైట్... థాంక్యూ... థాంక్యూ వెరీ మచ్... ఏదీ చేయి కలపండి. (లేచి వంగుతూ చేయి చాస్తుంది.)
రం: నో మెన్షన్... నో మెన్షన్ (మొహమాటంగా చేయి వెనక్కు తీసుకుంటాడు.)
వి: మీరు చదువుకున్న వారు, లాయర్లు..! ఆడవారి చేయి పట్టుకుంటేనే అపవిత్రు లయిపోతారా...మై గాడ్... ఇంత చాదస్తులు మీరు కోర్టులో ఏం వాదిస్తారు.. కేసు లేం గెలుస్తారు?
రం: లాయర్‌గా ఎన్నో సంవత్సరాల అనుభవం ఉన్నది నాకు!
వి: మీరు ఎన్ని కేసులు గెలిచా రేం!
రం: అరచేతిలో జర్రిపోతులా ఉన్నది అదృష్టరేఖ... పట్టుకున్న ప్రతి కేసు తిరుగు లేకుండా గెలవటమే ఖాయం!
వి: అంత నమ్మక మున్నవారు నిన్ననే ఎందుకు అంగీకరించలేదు!
రం: చదరంగం ఎవ్వరైనా ఆడవచ్చు... ఆలోచించి ఎత్తు లే స్తే గెలవటం ఖాయం.
వి: సత్యనారాయణమూ ర్తిగారు చె ⁻ స చాలా బాగా ఆడతారు.
రం: అలాగా!
వి: ఆయనది చెక్కబొమ్మలాట...మీ రయితే నిజ జీవితాలతోనే ఆడేయగల రు!
రం: (ఉలిక్కిపడి) అదేఁవిటి?
వి: (నవ్వి) మరి లాయర్లుగదా మీరు...మీ పావులన్నీ మనుష్యులే!
రం: (తేరుకుంటూ) ఎ ⁻ స...ఎ ⁻ స...నిజమే!
వి: నేను ఈ కేసును మీరే టేకప్ చేయాలని ఎందుకు బలవంతం చేస్తున్నానో తెలుసా?
రం: గెలుస్తానని ఆశ ఉండి ఉండవచ్చు!
వి: కాదు.
రం: నాకు మంచి పేరుందనేనా నమ్మకం.
వి: కాదు!
రం: మరి?
వి: మీరు నచ్చారు!
రం: అదేఁవిటి?
వి: మీ మాటతీరు నచ్చింది!
రం: లాయర్లు ఎవ్వరైనా సౌమ్యంగానే ఉంటారు. తుపాకీ పట్టుకు కూర్చుంటే పార్టీలు పిట్టల్లా పారిపోతారు.
వి: మీరు మనసులోని మాటని నిర్మొహమాటంగా చెబుతారు...లేకపోతే నా కేసును తీసుకోవటానికి-వచ్చే డబ్బును కూడా లెక్కచేయకుండా-బ లంలేదూ అంటూ తటపటాయించరు.
రం: మీకు నా మీద ఉన్న అభిప్రాయానికి కృతజ్ఞుణ్ణి!
వి: పనిగట్టుకొని మరీ ఆయన ప్రతివాళ్ళ దగ్గరకూ వెళ్ళి నేను పిచ్చిదాన్నని ప్రచారం చేస్తున్నాడు...అసలు ఆయనకే పిచ్చి...ఆయన వంశంలో అందరికీ పిచ్చే...మీరు వెనుకంజవేయవద్దు. ఈ కేసు ఎలాగైనా గెలిచేలా చూడాలి. మీ కెంత డబ్బు కావాలన్నా ఇస్తాను. ఎడ్వాన్సుగా బ్లాంక్ చెక్కు ఇవ్వమంటారా?
రం: నేను డబ్బు మనిషిని కాదు!
వి: నాకు తెలును, లాయర్‌గారూ! ఇప్పటికే మీకు రెండు మేడ లున్నాయి. యాభై ఎకరాల పొలం ఉన్నది. పిల్లలు లేరు. కానీ, మీరు తీసుకుంటున్న శ్రమకు ఫీజు ఇవ్వడం నా విధి. నాకు ఇప్పుడు ఎంత సంతోషంగా ఉన్నదీ అంటే-మీరు 'ఊఁ' అంటే చాలు... ఏ నిజాం సాగర్‌కో వెళ్ళిపోయి అక్కడ విశాలమైన గె ⁻ స్ట హౌ ⁻ సలో సర్వం మరచి హాయిగా రెండు రోజులు గడిపేయ్యాలని ఉన్నది.
రం: (విచిత్రంగా ఆమె వంకే కళ్ళు తెరుచుకు చూస్తూ ఉంటాడు.)
వి: అదేఁవిటి...అలా బిగుసుకు పోతున్నారు. రెండు రోజులే, సార్, పౌర్ణమిగూ

గృహిణుల
ఆదరాభిమానాలు అందుకొన్న
శాంత టిల్టింగ్ వెట్‌గ్రైండర్


santha


దృఢమైన మోటారుతో పని చేస్తుంది.
నిశ్శబ్దమైన చలనం, 11-12 నిముషాలలో పిండి
తయారీ, శుభ్రపరచడం ఎంతో తేలిక,
ఆకర్షణీయమైన రంగులతో 1 లీటరు,
$1\frac{1}{2}$ లీటరు, 2 లీటర్ల సైజులలో
అన్ని పట్టణములందు లభించును.
SUVARNA/PUSHPA

కంపెనీ బ్రాంచి ఆఫీస్:
SANTHA INDUSTRIALS
2-146/3 PATAMATA
OPP. DURGAMAHAL VIJAYAWADA-6
OUR SERVICE IS PROMPT. DO NOT INSURE IT.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే
రిజిస్టరు చేయబడినది
అప్లికేషన్‌లు కోరడమైనది

ESTD: 1979

H10L11pduajhpipW 1. Clerks, 2. Cashiers, 3. Accountant, 4. Fieldman, 5. Field Assistant, 6. Sub-Assistant, 7. Sugar cane Assistant, 8. Field Maistry, 9. Craft Teachers మొదలగునవి.

అర్హతలు:- 7th pass to SSC; Inter: Degree.

స్టయిఫండు:- శిక్షణాకాలమందు రెగ్యులర్/పోస్టల్ విద్యార్థులందరికీ రూ. 150/- ఉపకార వేతనము ఇవ్వబడును.

పై విద్యార్హతలు గలవారు అగ్రికల్చర్/అకౌంటెన్సీ కోర్సులందు రెగ్యులర్, పోస్టు ద్వారా శిక్షణ పొంది శిక్షణానంతరము జరుగు ప్రభుత్వ పరీక్షలందు ఉత్తీర్ణులైనవారు పై ప్రభుత్వ ఉద్యోగములలో నియమింపబడుటకు అర్హులు. రెగ్యులర్ విద్యార్థులకు భోజనము, హాస్టల్ వసతి కలదు. పోస్టు ద్వారా శిక్షణ పొందువారికి ప్రతి వారము ప్రింటెడ్ పుస్తకములు పంపబడును.

పై ప్రభుత్వోద్యోగములు చేయగోరువారు స్త్రీ, పురుషులు నిర్ణీత దరఖాస్తు ఫారము, పూర్తి వివరముల కొరకు 12 రోజులలోగా రూ. 6/-M.O. దిగువ అడ్రసుకు పంపి పొందవచ్చును.

PRINCIPAL
**S.N.A.T. TRAINING INSTITUTE**
ADDANKI-523 201
Prakasam District (A.P)

డా వస్తోంది...ఆ పెద్ద పెద్ద చెట్ల మధ్య నిశ్శబ్దంగా ఉన్న గెస్ట్ హౌస్‌లో రాత్రిళ్ళు ఎంత హాయిగా ఉంటుందో తెలుసా!

రం: (లేచి నిలబడి- సీరియస్‌గా) మీరు తరచూ వెళుతుంటారా!

వి: మంచి కంపెనీ దొరికినప్పుడు...అదీ ఆహ్వానిస్తే!

రం: మంచి కంపెనీ అంటే!

వి: ఆనందం కలిగించే ఆత్మీయుడు అని!

రం: నేను మీకు ఆనందం కలిగించే ఆత్మీయుడినా!

వి: కాదా? కాకపోతే... నాకు విడాకులు ఎందుకు ఇప్పిస్తా నంటున్నారు?! అందుకే మనం ప్రశాంతంగా అన్ని విషయాలూ మాట్లాడుకోవచ్చుగదా అక్కడ!

రం: ఇక్కడ మాట్లాడుకో గూడదా!

వి: ఏంవో. బాబూ...నిశ్శబ్దంగా ఉన్న బంగళాల్లో అయితే మంచి మూడ్ వస్తుంది నాకు!

రం: ఇక్కడా నిశ్శబ్దంగానే ఉన్నది గదా!

వి: అరె... ఇవ్వాళ మీ గుమస్తాగా రేరీ-ఇంకా రాలేదా?

రం: వారింట్లో- వారి భార్యామణీగారికో. వారి ఏ పుత్ర రత్నంకో అనారోగ్యంగా ఉండి ఉంటుంది. ఆసుపత్రి క్యూలో జపంచేస్తూ ఒంటికాలి మీద నిలబడి ఉంటారు.

వి: చిరంజీవిగారో!

రం: బజారు కెళ్ళాడు. గంటవరకూ రాడు. ఎలాంటి రహస్యాలనయినా చాలా ఫ్రీగా మాట్లాడుకోవచ్చు (కవ్విస్తున్నట్లుగా) వాకిటి తలుపులు వేసి రమ్మంటారా! అంహ-ఇంకా నిశ్శబ్దంగా ఉంటుందీ అని!

వి: (నవ్వి) నేను కోరే నిశ్శబ్దం తలుపులు వేసినంతమాత్రాన రాదు!

రం: (ముందుకు వంగుతూ) మరి ఎలా వస్తుందో!

వి: ఇదేం న్యాయం. లాయరుగారూ. పార్టీలను కూర్చోబెట్టి వట్టి మాటలు. చెప్పడమేనా...లేక ఓ గుక్కెడు కాఫీ ఇచ్చే ప్రయత్న మేమైనా ఉన్నదా? అవునూ... నాకు తెలియక అడుగుతాను...నిన్న చూచాను. ఇవ్వాళ చూస్తున్నాను. మీ శ్రీమతిగారు ఇంట్లో లేరా? లేకపోతే వంటింటి మోహానా...గడప కదలని ఆడదంటే నా కెందుకో ఓ విధమైన ఆత్మీయత. కాళ్ళకు పసుపు రాసుకుని. కంచి పట్టుచీర కట్టుకొని పాత రూపాయంత బొట్టుతో దొడ్లో పూలు కోస్తున్న ఓ స్త్రీ రూపం అప్పుడప్పుడూ నా కళ్ళ ముందు లీలగా కనబడుతూంటుంది.

రం: (సీరియస్‌గా) ఎప్పుడయినా అలా చేసి చూశారా?

వి: అంహ...

రం: అలాంటప్పుడు మీలో ఎలాంటి సంచలనం కలిగిందో చెప్పగలరా?

వి: ఇలా అని చెప్పలేను కాని. అదో మాయలో పడిపోతాను. మీ భార్య అలాగే ఉంటుందా?ఒక్కసారి పిలవండి చూద్దాం.

రం: ఇక్కడ లేదు ఇప్పుడు. అమలాపురం వెళ్ళింది.

వి: పుట్టిల్లా...ఎన్నాళ్ళయిందేం?

రం: మీ ఆడవాళ్ళకు మామూ లేగా. పుట్టింటికి వెళ్ళారంటే సర్వం మరిచిపోతారు. అదో సరదా వాళ్ళకు!

వి: సరదా అంటే గుర్తుకు వచ్చింది. వస్తూ చూశాను...మీ పూలతోట చాలా బాగుంది. అక్కడ చక్కటి గాలి పీలుస్తూ ఖబుర్లు చెప్పుకుంటుంటే ఎంత హాయిగా ఉంటుందో!

రం: కంచి పట్టుచీరగూడా ఇస్తాను...మీ కలల సుందరి కనబడుతుందేమో చూస్తారా?

వి: పిచ్చిగా చెప్పానని ఎగతాళి చేస్తున్నా రన్న మాట.

రం: ఛ...ఛ...మిమ్మల్ని ఎగతాళి చేయడమేమిటండీ...కేసులో పాయింట్లకో సరం గాలిస్తుంటే?

వి: పూలతోటల్లోనూ. కంచి పట్టు చీరల్లోనూ కేసుకు పాయింట్లు దొరికితే నా గెలుపు ఖాయమన్నమాటే!

రం మీరు ఖచ్చితంగా గెలుస్తారు!

వి: అంత బలమున్నదా కేసులో? ఇంతవరకూ లేనిది ఇప్పుడెలా వచ్చిందండీ!

రం: లాయర్లనే పల్టీకొట్టించే శక్తి మీలో ఉన్నది గనుక!

వి: (నవ్వేసి)అయితే. మంచి కాఫీ తెప్పించేయండి. హుషారు పుట్టుకొస్తుంది-మీ మాటలు వింటుంటే!

రం: నన్ను కలుపుకు రమ్మంటారా...విత్ ప్లజర్!

వి: ఇంట్లో పాలున్నాయా?

రం: ఫిల్టర్‌లో డికాక్షన్ ఉన్నది. పక్కనే గిన్నెలో పాలున్నాయి. కలిపి స్టౌమీద పెట్టడమే ఆలస్యం!

వి: అయితే. వెళ్ళి కలుపుకు వస్తాను. పుస్తకాలు తిరగేస్తూ. ఇంకా పాయింట్లు దొరుకుతయ్యేమో వెతకండి.

రం: పదండి... నేను వస్తాను-ఎక్కడున్నయ్యో చూపిస్తాను!

వి: వంట ఇంట్లో తచ్చట్లాడే మగవాళ్ళంటే నాకు పరమ అసహ్యం. మీరు ఇక్కడే కూర్చోండి...నేను రెండు నిమిషాల్లో తీసుకు వస్తాను.

రం: ఓకే. (ఆమె వెళుతున్నవైపే చూస్తూ కూర్చుంటాడు.)

(విశాలాక్షి లోపలకు వెళుతుంది...తరువాత కొద్ది క్షణాల్లోనే రెండు కప్పుల్లో కాఫీ తీసుకు వస్తుంది.)

రం: చాలా గమ్మత్తుగా ఉన్నదే. మీ చేతుల్లో మాజిక్ ఏమైనా ఉన్నదా?

వి: మీ ఇంట్లో ఏం జరుగుతున్నదో మీకు తెలియదంటే నాకు జాలివేస్తోంది. ఈలాంటి అమాయకులంటేనే నాకు చాలా ఇష్టం!

రం: థాంక్యూ!

వి: చిరంజీవిగారికి బావగారంటే చాలా ప్రేమలా ఉన్నది. ఫ్లాస్కు నిండా కాఫీ పోసి రెడీగా ఉంచారు.

రం: నిజంగానా... గుడ్! అమాయకుడి నయిన నేనంటే మీ కెంతో ఇష్టం అంటున్నారు. అలాగే సరదాగా మాట్లాడే మీ రంటే క్షణక్షణానికీ నాలోనూ ఇష్టం పెరిగిపోతోంది.

వి: రియల్లీ ఐ లైక్ యు...

రం: ఐ టూ...(ఒక్కక్షణం ఆమె వైపే తదేకంగాచూస్తూ ఆగి) చీకటిలో కూరుకుపోతున్న నాకు మీ పరిచయం చక్కటి వెలుగు నిస్తోంది.

వి: మీ జీవితమూ నాకు లాగానే నిర్జీవంగా ఉన్నదా ఏంవిటి ఖర్మ!

రం: ఎందుకు కాదూ అనుకోవాలి!

వి: ఏం...మీ శ్రీమతిగారు మీకు థ్రిల్ ఇవ్వటంలేదా?

రం: ఆమె అమలాపురం వెళ్ళిపోయిం దన్నాను గదా!


వి: వెళ్తితే. రాదా!

రం: ఓ సూక్తి ఉన్నది మీకు తెలుసా—కంచం ముందు కూర్చొని భోజనంచేయకుండా లేస్తే ఇక ఆ రోజుకు అభోజనమేనట. ఆనందమూ అంతే-ఒక్కసారి కోల్పోతే జీవితాంతమూ కోల్పోయినట్లే!

వి: అని వాల్మీకి రాశాడా. రాసే ఉంటాడు లేండి...అవి పురాతన కాలపు రాతలు...ఇప్పుడు ఇంట్లో భోజనం దొరక్కపోతే ప్రతిరోడ్డుకూ పది హొటళ్ళున్నాయి!

రం: ఇంట్లోకంటే బాగుంటుం దంటారా?

వి: అనే గదా నా ఉద్దేశం. మీ భావాలూ. నా భావాలు చాలా చక్కగా కలిసిపోతున్నాయి. ఎంత హాయిగా ఉన్నదో...ఈ ఆనంద సమయంలో ఒక్కసారి ఇద్దరం కలిసి ఈ దేశాన్ని అటునుంచి ఇటుకి ఈదేద్దామా అనిపిస్తోంది!



రం: కన్యాకుమారినుంచి కాశ్మీరుదాకానా!

వి: మీరు 'ఊఁ' అంటే...

రం: (ఆలోచిస్తున్నట్లుగా ఒక్క క్షణ మాగి) సరే! మీరూ కాదూ కూడదూ అంటే ఏం చేయాలి...అలాగే...రెండు రోజులు నిజాంసాగర్ వెళ్ళి వద్దాంలెండి...

వి: హాయ్...హాయ్...ఇంకేం...ముందు. సత్యనారాయణమూర్తిగారితో నాకు విడాకులు ఇప్పించేయండి...ఆపైన లండన్కైనా వెళ్ళిపోవచ్చు!

రం: విడాకులు దొరక్కపోతే రారా!

వి: నన్ను నమ్మిన వాళ్ళను ద్రోహం చేయడం అంటే నాకు అంతగా ఇష్టం ఉండదు. బాబూ!

రం: (పెద్దగా నవ్వుతూ) కొంతయినా ఇష్టం ఉంటు ందన్నమాటే గదా!

వి: కొంతంటే నిజాంసాగర్‌లో రెండ్రోజులు ఉండటమా?

రం: కాకపోతే ఈ ఊళ్ళోనే ఏ ఫైవ్ స్టార్ హోటల్లోనో ఆఖరి అంతస్థులో మూల గదిని బుక్ చేసుకొని ఎవ్వరికీ కనబడకుండా ప్రశాంతంగా గడిపేద్దాం.

వి: ఛీ...పోండి...అసహ్యంగా!

రం: అలా అనుకుంటే ప్రపంచంలో ప్రతిదీ అసహ్యమే...అయినా మనం ఏది మానుకుంటున్నాం...అన్నీ వరసగా చేసుకుంటూనే పోతున్నాం. అందుకే నిజాంసాగరో. ఫైవ్ స్టార్ హోటలో...అది మీ ఛాయిస్. నేను దేనికైనా రెడీనే...ఒకే...

వి: మిమ్మల్ని చూస్తుంటే నాకు నవ్వాగటంలేదు.

రం: అయ్యబాబోయ్! అంతపనీ చేయబోకండి...నలుగురూ పోగవుతారు.

వి: వాళ్ళ పనులే పాడవుతాయి...మన కేమిటి నష్టం (పెద్దగా నవ్వుతుంటుంది.)

రం: అందర్నీ పోగుచేసి నా పరువు తీసేలా ఉన్నారు. ఊఁహూఁ...ఇక లాభంలేదు. మీ నోరు మూసేయాల్సిందే!

వి: అబ్బే లాభం లేదు...నన్నాపలేరు మీరు.

రం: మూసేస్తాను. మేడం!

వి: మీ వల్లకాదు. లాయరుగారూ!

రం: అదుగో నన్ను కవ్వించవద్దు.

వి: ఊఁహూఁ...మీ తరం కాదూ అన్నానా...

రం: చూడండి అయితే...బెట్...

వి: ఊఁ...బెట్...మూసి చూపించండి...

రం: మూసేస్తున్నాను...


వి: ఎస్...నేనూ రెడీయే అన్నాగదా!

రం: రెడీనా...

వి: ఎన్నిసార్లు చెప్పాలిల్సార్...రెడీ రెడీ రెడీ...మీదే ఆలస్యం...

రం: ఓకే...

వి: ఓ. కే...




(ఇద్దరూ ముద్దుపెట్టుకోవటానికే అన్నట్లుగా ముఖాలు దగ్గరకు జేరుస్తుంటారు. సరిగ్గా ఆ సమయంలోనే చిరంజీవి ప్రవేశిస్తాడు-రంగనాథరావు తడబడుతూ వెనక్కు వెళ్ళిపోతాడు.)

చి: వెనకటికో వెర్రివెధవ- ఆకాశం మీదపడేలా ఉన్నది. సామాన్లు సర్దేయాలే పెళ్ళామా అన్నాడుట. పాపం భర్తగారు అన్నదే తడువుగా ఆ పతివ్రతా శిరోమణి-ఎందుకైనా మంచిది అన్నీ మాపుట్టింటి వాళ్ళిచ్చిన కొత్త ట్రంకు పెట్టెలో పెట్టేయమంటారూ-అది చాలా గట్టిగా ఉన్నది-అన్నదిట. అలా ఉన్నది...

వి: (నవ్వుతూ) చెప్పండి...చెప్పండి...నాకు అర్థంకాలేదు.

చి: అర్థమయ్యేందుకు ఏమున్నది? ఆకాశం మీదపడుతుందంటే కొత్త ట్రంకు పెట్టెలు నిలుస్తాయా అని! న్యాయం. శాస్త్రం చదివిన వాడే కొంపలు ముంచుతుంటే ఇంకా ఈ దేశాన్ని ఏ వెధవ బాగుచేయగలుగుతాడూ అని...

వి: అదేఁవిటి?

చి: కాకపోతే మరేమిటండీ...మాఅక్కయ్యను నిలువునా ముంచిన ఈ పెద్దమనిషీ...

రం: చిరంజీవీ! నువ్వు నోరు మూసుకుంటావా, లేదా?

చి: ఎవ్వరి నోరైనా ఒక్కసారే మూయగలవు, బావా!

రం: నీ నోటిని ప్రతిక్షణం మూసే ఉంచగలను!

చి: పిచ్చిభ్రమలో లా చదివిన నువ్వే అలా మాట్లాడుతున్నావూ అంటే-నిన్నూ. నీ క్లయింట్లనూ ఆ పైనున్న భగవంతుడే రక్షించాలి!

రం: మాసంగతి మేం చూసుకోగలం. మమ్మల్ని ఎవ్వరూ రక్షించ నఖ్ఖర్లేదు! నీ సంగతేదో నువ్వు చూచుకోవటం నీకు అన్నివిధాలా ఉత్తమం!

చి: నాకు ఇంతకంటే జరిగే అన్యాయం ఇంకేమున్నదో చెప్పు. ఇప్పుడు నువ్వేం చేసినా అది పాము కాటుకి బలయిన వాడిని నిద్రమాత్రలిచ్చి చంపుదామనుకున్నట్లే ఉంటుంది!

వి: చిరంజీవిగారి మాటలు చాలా గమ్మత్తుగా ఉంటాయి.

చి: చేతలు ఇంకా గమ్మత్తుగా ఉంటాయి. చూస్తారా?...మీ కళ్ళెదుటే మీ లాయర్‌గారిచేత డాన్సు చేయిస్తాను!

రం: చిరంజీవీ! మరీ పెట్రేగి పోతున్నావ్.

చి: చంపేస్తావా!

రం: అంతదాకా వెళ్ళాలా- నీ నోరు ముయ్యాలంటే!

చి: (ఎగతాళిగా నవ్వుతూ) ఆడదాని నోరు ముయ్యడానికి చాలా సరదాగా ఉంటుందేమోగాని. నా నోరు ముయ్యాలంటే మీసాలు మీసాలు రాసుకుంటాయి.

వి: ఛీ పాడు (కిసుక్కున నవ్వుతుంది)

రం: ఐ సే...షటప్ యువర్ మౌత్!

చి: నిన్ను అదే మాట అనటానికి ఒక్క క్షణం చాలు నాకు. అయినా. పెద్దవాడివనే గౌరవంతో ఊరుకుంటున్నాను. బి కేర్‌ఫుల్!

రం: అంతవరకూ తెగించావన్న మాట. అయితే. ఈ క్షణాననే నిన్ను మెడపట్టుకు బయటకు గెంటుతాను...ఎవ్వరు అడ్డువస్తారో చూస్తాను. (చెయ్యెత్తి మీది మీదికి వస్తుంటాడు.)

వి: (భయపడుతూ వాళ్ళ మధ్యకు వచ్చి) మధ్యలో ఇదెక్కడి గొడవండీ. బాబూ! మీ ఇద్దరూ కొట్టుకొని మన నిజాంసాగర్ ప్రోగ్రాం పాడుచేసేలా ఉన్నారు!

రం: (చికాగ్గా చూస్తూ) విశాలాక్షిగారూ! మీరేం మాట్లాడబోకండి...దూరంగా జరగండి!

చి: అదేఁవిటి...నిజాంసాగర్ దేనికి?

రం: నిజాంసాగర్‌లేదూ. గిజాంసాగర్ లేదూ...బయటకు నడువు ముందు.

వి: అబ్బ! గొడవ పడబోకండి. మీ బట్టలు తీసుకు బయల్దేరండి...రెండు రోజులు అక్కడకు వెళ్ళి వస్తే అన్నీ వాటంతటవే సర్దుకుంటయి!

రం: (తడబడుతూ) అది సరే...అది సరే...ముందు మీరు ఇంటికి వెళ్ళండి నేను తరువాత మాట్లాడుతాను.

వి: (విసుగ్గా) ఖర్మ...మన ప్రోగ్రాం కాన్సిల్ చేయరుగదా!

చి:మేడమ్! నిజమా..మిమ్మల్ని ఆ బాగోతంలోకి గూడా దింపేస్తున్నాడా ఈ పెద్దమనిషి!

వి: బాగోత మేమున్నదండీ...సరదాగా పిక్నిక్‌కు వెళుతున్నాం. తప్పా?

చి: అవునులేండి-మీకు తప్పేమున్నది-మైండ్ పనిచేసే వాళ్ళకుగాని!

రం: విశాలాక్షిగారూ...ప్లీజ్...తరువాత మాట్లాడుకుందాం...మీరు వెళ్ళిరండి!

వి: భలేవారే! మనం ఒకసారి అనుకున్న తరువాత మార్చుకోవటం దేనికి? నా సరదా నంతా చంపే సేలా ఉన్నారు. ఇదెక్కడి మనుమ్యలా. బాబూ! జీవితానికి సుఖం లేకుండాపోతోంది!

చి: మరో ఆడకూతురి ఉసురు గూడా ఎందుకు పోసుకుంటావ్. బావా. హాయిగా వెళ్ళిరాక? గుడ్‌లక్...వెళ్ళండి. త్వరగా వెళ్ళండి. ఆలస్యం అయితే ఆవిడగారి మొగుడే రావచ్చు. నలుగురూ పోగవ్వచ్చు. పెద్ద గొడవవ్వచ్చు. ఆపైన హత్యలే జరగనూవచ్చు. పోనీ నేనొక పని చేసేదా?...రెండు బుట్టల పూలు తీసుకొని ముందెళ్ళి మీ కో గదిని అక్కడ చక్కగా అలంకరించేస్తాను...విత్ ప్లెజర్...సంతోషంగా...చాలా చాలా సంతోషంగా...

రం: (కసిగా)వెరీ గుడ్ ఐడియా. ఇంకా ఆలోచించడం దేనికి- బయల్దేరు. విశాలాక్షిగారూ! మీరు ఓ గంటలో వచ్చే సేయండి...మనం నిజాంసాగర్‌లో రెండ్రోజులుగాదు-నాల్రోజులు సర్వం మరిచి హాయిగా. ఆనందంగా గెస్ట్ హౌస్‌లో గడిపేద్దాం. లెట్ దీజ్ డాగ్స్ బార్క్-యాజ్ దే లైక్...ఈ కుక్కల్ని ఇలాగే మొరగనివ్వండి.

వి: లేకపోతే రోడ్డుమీద కుక్కలరుస్తున్నయ్యని మనం నిద్రెక్కడ పాడుచేసుకుంటామండీ...కిటికీ తలుపులు వేసుకు పడుకోవాలిగానీ!

రం: గుడ్...మీ ధైర్యానికి నా అభివందనలు. ఐ లైక్ యు...ఐ లైక్ యు వెరీ మచ్. మేడమ్!

చి: జోడుగా నా అభినందనలూ స్వీకరించండి...నేనూ వస్తున్నాను గదా! కిటికీ తలుపులు వేసుకు మీరు ఆనందించండి...బయట కుక్కలా అరుస్తూ నేను ఆనందిస్తాను!

వి: వాచ్‌మెన్ తంతాడేమోనండీ. చిరంజీవిగారూ...కావాలంటే మరో గది తీసుకొని అరవకుండా పడుకుంటాను అంటే మా కేమిటి అభ్యంతరం? ఏమంటారు...

రం: నిజాంసాగర్ నీళ్ళలో ఒక్కసారి ముంచి తీస్తే ఎక్కిన వేడి టక్కున దిగుతుంది...వెల్‌కమ్!

చి: ఎవరిని ఎవరు ముంచుతారో చూస్తాను గదా! (సత్యనారాయణమూర్తి ప్రవేశిస్తాడు) హల్లో...హల్లో...సత్యనారాయణమూర్తిగారా...రండి ...రండి...మీ కోసరమే వెయ్యి కన్నులతో ఎదురు చూస్తున్నాను.

సత్యనారాయణమూర్తి: నిజాంసాగర్ నీళ్ళలో ముంచేయటమేమిటండోయ్...బావ మరుదుల సరసమా?...

చి: జరుగుతున్న చరిత్ర అదే. సార్...ఈ లాయర్‌గారు మీ శ్రీమతిగారి విడాకుల కేసును తీసుకోవటమే కాకుండా. ఫీజుకూడా పుచ్చేసుకుంటున్నారు!

వి: హమ్మయ్య! వచ్చి మంచి పని చేశారు...నేను. లాయరుగారు నిజాంసాగర్ వెళుతున్నాం... రెండు మూడు రోజులదాకా రాము. మళ్ళీ నేను కనబడలేదు-అక్కడ వెతికాను. ఇక్కడ వెతికాను అనవద్దు...ముందే చెబుతున్నాను.ఏమంటారు?

చి: ఆయనగారు అనేందుకు ఏమున్నదండీ...యువర్స్ మోస్ట ఒబిడియంట్ భర్త...మీరు కావాలనుకుంటే నిజాంగారి బంగళాలోనే ఏకంగా కాపురం పెట్టేయవచ్చు- లాయర్‌గారితో కలిసి!

వి: పాపం! ఆయన్ను అంటారు దేనికండీ...నేనే రమ్మన మన్నాను!

చి: అవును... నిజమే! మీరు నోరు మూయండి చూద్దాం అన్నారు-ముద్దులతో గూడా నోరు మూయించవచ్చునని ఆయన నిరూపించబోయారు...అమాయకుడే మరి...

స: ఏమిటండీ మీ రనేది...నాకు అసలు అర్థమే కావటం లేదు...

చి: అర్థమయ్యేందుకు ఏమున్నదండీ...అందమైన. అమాయకురాలైన ఈ మీ భార్యామణిని-చదువుకున్న ఈ పెద్దమనిషి...నిజాంసాగర్‌కు తీసుకుపోయి...గెస్ట్ హౌస్‌లో...

రం: చిరంజీవీ! నోరు మెదిపావంటే...

చి: మాట్లాడే స్వాతంత్ర్యంగూడా లేదన్నమాట నాకు?!

రం: లేదు. ఇది నా గది... నా క్లయింట్లున్నప్పుడు ఇక్కడకు రావద్దని లక్ష సార్లు నీకు చెప్పాను.

చి: ఇది నా గది... నా సొంతం... నేను గుడ్డ లిప్పుకు డాన్సు చేస్తాను అన్నాడట వెనకటి కో వెర్రి సన్నాసి. నాయనా!మా దేం పోయింది చేయి అన్నారు వీధిలో వాళ్ళంతా. చేయమన్నదే చాలు అని మేడెక్కి చేశాడుట. అది భరించలేక వీధిలో వాళ్ళంతా తన్నటానికి వస్తే- అయ్యా ఈ భూమి నాది... నేను గజం రెండు వందలు పెట్టి కొన్నాను. ఆ పైన ఇల్లు నాది... నాకు ఓపిక ఉండాలే కాని. ఆ ఇంటిమీద ఎన్ని అంతస్తులైనా వేసుకోవచ్చు గదా... అంటే ఆకాశం వరకూ నాదే కదా... అటువంటి నా స్థలంలో నా ఆనందం కొద్దీ నే నేదో చేసుకుంటే మీ కేం మాయరోగ మొచ్చిందీ అన్నాడట. అలా ఉన్నది ఈ లాయరుగారి వాదన!

వి: అసలు ఎన్ని అంతస్తుల వరకూ కట్టొచ్చండీ అలా. చిరంజీవిగారూ!

చి: గుడ్డ లిప్పుకు డాన్సు చేసినా కనబడనంతవరకు!

స: చిరంజీవిగారు చెప్పేది నిజమేనా. లాయరుగారూ!

రం: సత్యనారాయణమూర్తిగారూ! ఇప్పుడు నన్నేమీ అడగబోకండి. మీతో అన్ని విషయాలూ తరవాత విపులంగా మాట్లాడతాను!

చి: విడాకులు ఇప్పించిం తరవాత ఇంకా మాట్లాడే దేమున్నది... ఆవిడగారే మాట్లాడ నక్కర లేదు... ఇక మీతో మాట్లాడటం దేనికి?

రం: (విసుగ్గా) చిరంజీవీ! నన్ను చంపక ఇక్కడనుంచి వెళ్ళు ముందు...

చి: నేను వెళ్ళను. బావా! మా అక్కయ్య తనకు జరిగిన అన్యాయం నుండి బయట పడేటంత వరకూ నీ నీడలా నిన్ను వెంటాడుతునే ఉంటాను... మంచికి మంచి. చెడుకు చెడు. రక్తానికి రక్తం తీసుకుంటాను... ఇది తప్పదు... నన్నెవ్వరూ ఆపలేరు.

స: ఒక వైపున జరుగుతున్న అన్యాయం నాకు... మధ్యలో మీ అక్కయ్య కేమొచ్చింది...

చి: ఏమీలేదు...చాలా చిన్నది... మా అక్కయ్యను ఎవ్వరో ఏదో చేశారని ఈ లాయర్‌గారు శాశ్వతంగా పుట్టింటికి తోలేశారు. సాంఘిక కట్టుబాట్లంటే ఎంతో గౌరవ మున్న ఈ పెద్దమనిషి మరొకరి పెళ్ళాన్ని అప్పళంగా అనుభవించాలని ఉవ్విళ్ళూరుతున్నాడు... అదీ సంగతి... అదీ అసలు రంగు...

స: (కోపంగా చూస్తూ) ఏం. లాయరుగారూ. నేను మీకు చెప్పింది ఇదేనా... ఇలా చేయమనేనా మిమ్మల్ని కోరింది?

రం: మీరు చెప్పిన ప్రతిదీ తూ.చ. తప్పకుండా నేను చేస్తున్నాను... అంతకు మించి నేను ఎవ్వరికీ ఏమీ అన్యాయం చేయటం లేదు...

స: మీరు చేస్తున్న ఈ పనేనా న్యాయం?

చి: అలా అడగండి... నిలదీసి అడగండి... ఏది న్యాయమో. ఏది కాదో?

రం: (చిరంజీవి వైపు నిప్పులు కురిపిస్తూ చూస్తూ) ఆవిడ మనస్సును మార్చమనేగదా మీరు కోరింది...

వి: నా మనస్సు మార్చటమేమిటి... నా కేమైనా తిక్కా?

స: నువ్వు మాట్లాడబోకు కాసేపు. (రంగనాథరావు వైపుకు తిరిగి కోపంగా) దానికి పద్ధతి ఇదా?... నా పెళ్ళాంతో మీరు దేశాలమ్మట తిరగటమా?... రాత్రిళ్ళు గెస్ట్ హౌసుల్లో గడపటమా?

రం: (విసురుగా) పిచ్చి ఎక్కిన వాళ్ళకు పిచ్చి ఎక్క లేదని చెప్పటానికి ఇదే సరైన దారి!

స: బహు భేషుగ్గా చెప్పారు... ఎంత గొప్పగా ఉన్నది మీ ఆలోచన!

చి: వెనకటికి ఓ అవకాశవాది హత్య చేసి. ఆత్మరక్షణకు నాకు ఇంతకు మించిన దారి మరొకటి కనబడ లేదు అని గుక్క పెట్టి ఏడ్చాడట!

రం: దానికి మధ్యలో నీ ఏడుపు దేనికి?

చి: మా అక్కయ్య ఏడుస్తున్నది గనక!

రం: అక్కయ్య... అక్కయ్య... అక్కయ్య... మీ అక్కయ్యకు నేనేం అన్యాయం చేశాను? చేసుకున్న వాళ్ళకు చేసుకున్నంత మహాదేవ-ఇంత జరిగినా. నేను మంచి వాడిని కాబట్టి పుట్టింటికి మనిషినిచ్చి మరీ పంపాను!

చి: అవునులే... ఇంకెవళ్ళన్నా అయితే ఊళ్ళో వాళ్ళ కిచ్చి గెస్ట్ హౌసులకు పంపే వాళ్ళు గదూ...

రం: చిరంజీవీ! (సత్యనారాయణమూర్తి వైపుకు తిరిగి) సత్యనారాయణమూర్తిగారూ! మరోసారి కలుద్దాం మనం...

చి: అంటే వెళ్ళి రమ్మనమనా ఆయన్ను... మరి ఆయన భార్యగారి సంగతో... నిజాంసాగర్ అతిథి గృహం బహు సుందరంగా ఉంటుంది!

రం: అబ్బా... చిరంజీవీ!...

చి: (పెద్దగా నవ్వుతూ) ఈ ప్రపంచంలో మనిషి మనిషి కో న్యాయం... వీధి వీధి కో న్యాయం... ఊరు ఊరు కో న్యాయం... న్యాయం.. న్యాయం... న్యాయం... ఎక్కడ న్యాయం... ఎక్కడున్నది న్యాయం... ఆడది బలవంతంగా... రాక్షసంగా... మగవాళ్ళ పశుత్వానికి బలయితే అన్యాయం... పాపం... ఘోరం... ఘోరాతిఘోరం... ఆవిడ ఇక ఆ భర్తకు భార్యగా పనికి రాదు...సంసారం చేయటానికి పనికిరాదు... ఈ సభ్య ప్రపంచంలో మనిషిగా బతకటానికే పనికి రాదు. కాని. ఇదే దేశంలో ఇదే న్యాయం కింద పుట్టిన మగవాడు... ఇదే గడ్డమీద పుట్టిన

మగవాడు- ఆ రాక్షసత్వానికి కారకు డయిన మగవాడు... చాలా గొప్పగా.. నీతిమంతుడిలా... పుణ్య పురుషుడిలా... ఎంతమంది ఆడవాళ్ళనైనా మోసం చేస్తూ... వంచిస్తూ... మీసాలు మెలేసుకుంటూ గడపవచ్చు... అనుభవించవచ్చు... ఆనందించవచ్చు... ఇది నలుగురికీ సమ్మతమే...లేదనే దమ్ము ఎవ్వడికీ లేదు. కావాలంటే స్టాంపు పేపర్‌మీద వ్రాసి ఇస్తాను!

న: ఏం. లాయర్‌గారూ!

చి: ఆయనేం చెబుతాడు... నిజాంసాగర్‌కు ఆలస్యం అయిపోతున్నదే అని గుండె బరువెక్కి పోతుంటే ఒక వైపు... (ఒక్క క్షణమాగి దిగులుగా రంగనాథరావు ముఖంలోకి చూస్తూ) బావా! నలుగురు వెధవల మూలంగా ఈ పరిస్థితి మా అక్కయ్యకు వచ్చింది కనక ఇవ్వాళ నుంచీ నువ్వు నా భార్యవు కాదూ అని అమలాపురం పంపించేసి చేతులు దులుపుకున్నావు... ఇదే నీ తల్లికి జరుగుతుంది... నీ చెల్లికి జరుగుతుంది... అప్పుడు ఆమె నీకు తల్లి కాకుండా పోతుందా?...ఆమె నీ చెల్లెలు గాకుండా పోతుందా?... వాళ్ళంతా ఎక్కడికి పోతారు? (ఆవేశంగా) చెప్పు. బావా. చెప్పు...

వి: అబ్బ! బుర్ర తిరిగిపోతోంది... అందుకా ఆవిడగారు ఇంట్లో లేంది.. నాకు నిజంగా ఇప్పుడు పిచ్చెక్కుతోంది!...

న: లాయరుగారూ! మీరు ఎలాంటివారో ఇప్పుడు పూర్తిగా అర్థమయింది... ఆల్‌రైట్... మీ భార్యను మీరు పుట్టింటికి పంపించి వేశారు. ఆ దురదృష్ట సంఘటన జరిగినప్పటినుండి ఆమెను మీ భార్యగా అనుకోవాలంటే ఒళ్ళంతా కంపర మెత్తుతుండగా ఆదరించ లేకపోయారు. అయితే, వాళ్ళు మాత్రం ఎందుకు ఆదరించాలి? ఆశ్రయ మివ్వాలి? అంటే వాళ్ళలో మానవత్వం ఉన్నది కనక... వాళ్ళకు నిజాల్ని- ఆమెలోని నిజాయితీని అవగాహన చేసుకునే మనస్సు ఉన్నది కనక. అంతేకాదు. ఇంకా మీరు ఇలా భూమ్మీద నిలబడి ఉండగలిగారూ అంటే మనుషుల్లో పేరుకుపోయిన ఆ మానవత్వమే కారణం!

రం: అయితే, నన్ను చంపివేయమనండి- అది వాళ్ళకు ఆనందం కలిగి స్తే!

న: వాళ్ళు కాదు చంపవలసింది. నేను... నేను. రంగనాథంగారూ! నా భార్యను- అందునా మతి చలించిన దాన్ని- దాని పిచ్చితనాన్ని ఆధారంగా తీసుకుని అనుభవిద్దా మనుకుంటున్నారే... అదీ తెలిసిన మరు క్షణంలోనే మిమ్మల్ని నిలువునా చీరేయాలని పించింది. కానీ, చేయలేదు... కారణం-నేను మనిషిని. నాకు సంఘమన్నా, న్యాయమన్నా, సంస్కారమన్నా...అంతేకాదు... నా భార్యన్నా గౌరవమూ , విలువా ఉన్నది కాబట్టి...

రం: (ఏం మాట్లాడాలో అర్థం కానట్టుగా తల వంచుకు నిలబడి ఉంటాడు)

న: న్యాయశాస్త్రం చదువుకున్న మీరు బుర్ర చెడిన వాళ్ళతో గెస్టహౌసుల్లో తిరిగినా ఎవ్వరూ తప్పు పట్టలేరూ, తప్పు పట్టరూ అనా మీ ఉద్దేశం...అందుకు విశాలాక్షే దొరికిందా మీకు?

వి: నాకు బుర్ర చెడిందని ఎవ్వ రన్నారు? (విసురుగా) నన్నెవరన్నా అంటే నిలువునా చీరేస్తాను... నేను గెస్టహౌసులకు వెళుతున్నానా?... ఎవరితో అన్నాను... వాడిని ఇలా పట్టుకు రండి- చెప్పుచ్చుకు కొడతాను... దేవుడి లాంటి భర్త మీ రుండగా ఇలాంటి వెధవ పనులు చే సే ఖర్మ నా కేవిటి?

న: విశాలాక్షీ!

వి: మీ రుండండి ముందు... మనని గురించి ఎవరైనా చెడ్డగా మాట్లాడుతుంటే సహించి ఊరుకునేటందుకు మనమేమైనా చెడ్డ పనులు చేస్తున్నామా?

న: అబ్బా!... నీతో చావొచ్చింది... తిక్క రేగితే దేశాలు పట్టుకు తిరుగుతావ్; తిక్క దిగిపోతే నలుగురినీ పట్టుకు దులిపేస్తుంటావ్ వెనకా ముందూ చూడకుండా... ముందు ఇంటికి వెళ్ళు నువ్వు...

వి: ఈ చదువుకున్న పెద్దమనిషికి.గడ్డి పెట్టకుండా నేను బయటకు రాను... ఏమండీ, లాయర్‌గారూ! నాకు సమాధానం చెప్పండి... మీ బంగారాన్ని దొంగలు ఎత్తు కెళ్ళి రూపు మార్చేశారు... తరవాత దొరికింది. అది ఎవరి దౌతుంది? మీదా? దాన్ని ఉపయోగించుకున్న దొంగల్దా... లేక మీరు ఎవరి ద్వారా వచ్చిన డబ్బులతో కొన్నారో వాళ్ళదా?

రం: విశాలాక్షిగారూ!

వి: సమాధానం సూటిగా రావాలి!

రం: ప్లీజ్... మీ రంతా వెళ్ళిపోండి... నాకు కాసేపు రెస్టు కావాలి... నన్నిప్పుడేం మాట్లాడించ వద్దు!

వి: ఇది ఓ ఆడకూతురి జీవిత సమస్య... సమాజంలో బలవంతుని కాళ్ళకింద పడి నలిగిపోతున్న ఓ బలహీనురాలి జీవిత సమస్య... ఆ సమస్యకు పరిష్కారం దొరకందే ఆడదాన్నయిన నేను ఇక్కడనుండి కదిలేది లేదు...

రం: అంతా కలసి నన్ను చంపండి!

వి: తప్పు చేసిన వాళ్ళే శిక్షకు అర్హులు... ఓ ఆడదాన్ని నలుగురు దుర్మార్గులు ఎత్తుకు వెళ్ళారు... ఆమె భర్తగాని, తండ్రి గాని, తల్లిగాని, సోదరులు గాని పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేస్తున్నారు? వెతికి వెతికి ఆమెను ఇంటికి ఎందుకు తీసుకు వస్తున్నారు? ఆమె ఇక పనికిరానిదయితే ఆ కత్తుల బావిలోనే నరకయాతన పడనీయమని వదిలి వేయవచ్చు గదా! లేక వాళ్ళకు మీ కున్న పాటి తెలివి లేకనా?

రం: విశాలాక్షిగారూ!

వి: మా శ్రీవారు భయపడుతున్నట్లుగా తెలిసీ తెలియని మైకంలో మీతో తిరగటానికి వస్తానని చెప్పి ఉండవచ్చు... కాని, ఏ పవిత్రత అయితే మీరు ఆడదానిలో కోరుకుంటున్నారో అదే పవిత్రత మీ మగవాళ్ళకూ ఉండాలని మీరు సంవత్సరాల తరబడి చదివిన పుస్తకాలల్లో ఏ పేజీలోనూ కాస్తయినా వ్రాయలేదా? వ్రాసినా, చదివేసి లాభదాయకంగా లేదు కాబట్టి మర్చిపోయారా? ప్లీజ్, రంగనాథంగారూ!... నిజాంసాగర్ గెస్ట హౌస్‌లో మీ కోర్కెలకు నన్ను బలి చేయాలనేదే మీ ఊహ అని నాకు తెలును... అయినా, నేను బాధ పడటం లేదు... మీ మీద నాకు కోపం రావటం లేదు. మీ బలహీనతకు జాలి చెందుతున్నాను... మీ మానసిక దౌర్బల్యానికి నవ్వుకుంటున్నాను... (ఆవేశాన్ని అదుపులో పెట్టుకుంటున్నట్లుగా ఒక్క క్షణమాగి) వెంటనే అమలాపురం వెళ్ళండి... ఆమెను దగ్గరకు తీసుకొని ఆమె ముందు జీవితానికి ప్రాణం పోయండి.. కొడి కట్టి పోబోతున్న దీపానికి నూనె పోయండి... ప్లీజ్ ...బయల్దేరండి...

న: నిజం, రంగనాథరావుగారూ! మా పిచ్చిదానికీ అప్పుడప్పుడు ఒళ్ళు తెలుస్తుంటుంది కనకే ఆమెను నేను దూరం చేసుకోలేకపోతున్నాను... ఆమె తెలియక చేస్తున్న తప్పులను సహించ గలుగుతున్నాను... లేకపోతే ఇంత మంచి హృదయమున్న విశాలాక్షిని నా భార్య కాదని ఎలా అనగలను?

వి: త్వరగా వెళ్ళండి... అర నిమిషం ఆలస్యం చేసినా ఆమెకు యుగాలు ఆలస్యం చేసినట్లే!

న: ఆలస్యం చేయవద్దు... అమృతంకూడా విషమై పోతుంది!

వి: ప్లీజ్!

న: ప్లీజ్!... కాలు కదవండి... తప్పు చేసిన వారిలా తల వంచుకు నిలబడవద్దు... ఈ సమాజపు కుష్టు రోగుల ఖల్ల కుళ్ళి కుళ్ళి ఏడుస్తున్న ఆమెను అక్కున జేర్చుకుని స్వాంతన చేకూర్చి. పునర్జన్మను ప్రసాదించండి... పుండును కెలికే కాకులు లక్షలు... పుండును కనబడకుండా మాన్పటం మనుష్యులుగా మన విధి... చదువుకున్న మన కర్తవ్యం.

(రంగనాథరావు తల వంచుకుని మౌనంగా బయటకు నడుస్తుండగా అందరూ ఆనందంగా ఆయన వంకే చూస్తుంటారు.)

వి : ఈ క్షణాన నాకు ఎంత ఆనందంగా ఉన్నదో నేను మాటల్లో చెప్పలేను!

(రంగనాథరావు వెళ్ళిపోతాడు)

చి : (ఆనందంతో కూడిన ఆవేశంతో సత్యనారాయణ మూర్తి, విశాలాక్షి గార్ల ఎదురుగా నిలబడి) థాంక్యూ... థాంక్యూ, సార్ ... మీరు చేసిన సహాయానికి నే నెలా కృతజ్ఞతలు చెప్పుకోవాలో నాకు అర్థం కావటం లేదు... నోటి వెంట మాట రావటం లేదు... ఆనంద బాష్పాల తెరల నడుమ ఆది దంపతుల్లా మీ రిద్దరే కనబడుతున్నారు... థాంక్యూ, సార్... థాంక్యూ, మేడమ్... తోటి స్త్రీని కాపాడటానికి పిచ్చిదానిలా, పతితలా నటించడానికి కూడా సిద్ధపడ్డారు. నా ఆనందాన్ని ఏమని చెప్పను... ఎలా చెప్పను... థాంక్యూ... థాంక్యూ... థాంక్యూ టు బోత్ ఆఫ్ యూ... బోత్ ఆఫ్ యు...

(తెర పడుతుంది)

(సమాప్తం)